

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 375 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 24 మార్చి 2025 | వెల : 4/-

## సహాయక చర్యలపై
# రేవంత్ ఆరా..





- సహాయక చర్యలు ఆలస్యం కావడానికి గల కారణాలు ముఖ్యమంత్రి తెలుసుకున్నారు.
- సహాయక చర్యల కోసం రూ.5కోట్లు విడుదల
- దేశంలోని అత్యుత్తమ ఏజెన్సీలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నా పురోగతి కనిపించట్లేదు
- ఈ సొరంగం ప్రమాదం దేశంలోనే అరుదైనదిగా నిపుణులు చెబుతున్నారు.
- సహాయక చర్యలు ముమ్మరం చేసే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**నాగర్ కర్నూల్**

నాగర్‌కర్నూల్‌లోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సహాయక చర్యలపై తాజాగా అక్కడ జరుగుతున్న సహాయకచర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. సహాయక చర్యలు ఆలస్యం కావడానికి గల కారణాలు ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఇదే సమయంలో సహాయక చర్యల కోసం రూ.5కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. సహాయక చర్యలు ముమ్మరం చేసే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేయనున్నారు. ఇదిలా ఉండగా.. నెల రోజుల క్రితం ఫిబ్రవరి 22వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట శివారులో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటన చోటు చేసుకుంది. ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ప్రమాదం జరగ్గా.. సమాచారం అందుకున్న పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఒక్కొక్కరిగా మొత్తం 42 మందిని సురక్షితంగా మధ్యాహ్నంలోపు బయటకు తీసుకొచ్చారు. సొరంగంలో చిక్కుకున్న 8 మంది సిబ్బంది కోసం సహాయక చర్యలను ముమ్మరం చేశారు. మానవ అవశేషాలను గుర్తించడంలో దిట్ట అయిన కేరళ ప్రత్యేక జాగిలాలు రంగంలోకి దిగినా.. ప్రయోజనం - మిగతా3లో

# బీజేపీవైపు దక్షిణాది



- అందుకే డీలిమిటేషన్ డ్రామా
- డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే కుట్ర చేస్తున్నాయి
- స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది
- ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్ మీటింగ్ పెట్టారు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వాళ్ల చీకటి ఒప్పందానికి నిదర్శనం

**హైదరాబాద్**

దేశంలో డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్ మీటింగ్ పెట్టారని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వాళ్ల చీకటి ఒప్పందానికి నిదర్శనమని ఘాటు విమర్శలు చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బీజేపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ..'డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నిజస్వరూపం మరోసారి బయటపడింది. దక్షిణాదికి అన్యాయం చేసి బీజేపీ బలపడాలని అనుకోవడం లేదు. దక్షిణాదిలో బీజేపీ బలపడకూడదని కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే కుట్ర చేస్తున్నాయి. చెన్నై సమావేశానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టిపోవడం వాళ్ల చీకటి ఒప్పందానికి నిదర్శనం. దేశంలో లేని సమస్యను సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. లేని డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయం - మిగతా3లో



## నోట్ల కట్టల ఆరోపణలు నిరాధారం

- జస్టిస్ యశ్వంత్ వర్మ
- తనకు, తన కుటుంబానికి ఆ నగదుతో ఎలాంటి సంబంధం లేదు
- తమపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అర్ధరహితం
- "స్టోర్ రూంలో నేను కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎలాంటి నగదు ఉంచలేదు
- మాకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదు"

### ఇండియా గేట్, రాష్ట్రపతి భవన్..
## అంతటా అంధకారం..



ఈ ఏడాది 19వ ఎర్త్ అవర్ ప్రపంచ జల దినోత్సవంతో పాటు జరిగింది.

ఎర్త్ అవర్ సందర్భంగా రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు చారిత్రక ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలను ఆపివేయడం ద్వారా ఢిల్లీలో దాదాపు 269 మెగావాట్ల విద్యుత్తును ఆదా చేశారు

## దక్షిణ తెలంగాణను
# కేసీఆర్ ముంచాడు

- కేటీఆర్‌కు జిల్లాకు వచ్చే హక్కే లేదు
- 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో తెలుసా?
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు జిల్లా పరిషత్‌లను గెలుస్తాం
- ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని వైఎస్సార్ చొరవతో ప్రారంభించుకున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

# వాణిజ్య ఒప్పందాలు వాస్తవం



- భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం
- అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు చాలా కీలకం
- అయితే ఇందువల్ల ఒనగూరే ప్రయోజనాలను చాలా జాగ్రత్తగా బేరీజు వేసుకోవాలి
- భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు కీలక వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరుపుతోంది

**సూర్యాపేట జిల్లా:**

కేటీఆర్ ఓ పిలగాడంటూ వ్యాఖ్యానించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. పదేళుదక్షిణ తెలంగాణను కేసీఆర్ ముంచాడని.. కేటీఆర్‌కు జిల్లాకు వచ్చే హక్కే లేదంటూ వ్యాఖ్యానించారు. పాలకవీడు మండలం జానపహాడ్ లో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ స్టార్టింగ్.. ఎండింగ్ పాయింట్ ఎక్కడ ఉందో జగదీష్ రెడ్డికి తెలుసా అంటూ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో - మిగతా3లో



# 'సుశాంత్ కేసు క్లోజ్.. రియాకు ఇదే నా శాల్యూట్!

**ముంబై:** సుమారు ఐదేళ్ల క్రితం బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మృతి కేసు పెద్ద సంచలనం. సుశాంత్ ఆత్మహత్య చేసుకోవడానికి గర్ల్ ఫ్రెండ్ రియా చక్రవర్తినే కారణమంటూ పెద్ద దుమారమే చెలరేగింది. 2020, జూన్ 14వ తేదీన సుశాంత్ బాంద్రాలోని తన నివాసంలో విగతజీవిలా పడివున్నాడు. మెడకు ఉరి వేసుకుని ఉన్న సుశాంత్ మరణంపై అనేక అనుమానాలు తలెత్తాయి. దీనిపై దాదాపు ఐదేళ్ల పాటు విచారణ జరిపిన సీబీఐ.. ఎట్టకేలకు తుది రిపోర్ట్ ఇచ్చింది. సుశాంత్ మరణం వెనుక ఎవరి ప్రేరేపితం లేదని స్పష్టం చేసింది. అంటే ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న సుశాంత్ గర్ల్‌ఫ్రెండ్ రియాకు భారీ ఊరట లభించినట్లయ్యింది. అయితే దీనిపై రియా లాయర్ సతీష్ మనీషిండే మాట్లాడుతూ..' ఈ కేసులో ప్రతీకోణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తుది నివేదికను ఇచ్చిన సీబీఐకి కృతజ్ఞతలు. అటు ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా రియాపై అనేక రకాలైన తప్పుడు కథనాలు వచ్చాయి. అది కోవిడ్ వచ్చిన సమయం కావడంతో ప్రతీ ఒక్కరూ టీవీలు, సోషల్ మీడియాను ఎక్కువ చూశారు. ఈ క్రమంలోనే రియాపై ఎన్నో తప్పుడు వార్తలు చుట్టుముట్టాయి. నిరాధారమైన ఆరోపణలతో ఆమెను, ఆమె కుటుంబాన్ని నానా యాగీ చేశారు. ఈ రకంగా చేయడం వల్ల అమాయకులు చాలా నష్టపోతారు. కానీ చివరకు రియా పాత్ర ఏమీ లేదని క్లియరెన్స్ వచ్చింది. ఇక్కడ రియాకు సెల్యూట్ చేస్తున్నా. ఎన్నో అవమానాలను భరించి ఎటువంటి నోరు



విప్పకుండా మౌనం పాటించిన రియాకు, ఆమె కుటుంబానికి సెల్యూట్ చేస్తున్నా' అని రియా లాయర్ సతీష్ మనీషిండే తెలిపారు.

**సీబీఐ రిపోర్ట్‌లో ఏం చెప్పింది..?**

సుశాంత్ మరణానికి సంబంధించి నమోదైన రెండు కేసుల్లో ఎవరి పాత్ర లేదని తెలిపింది. ఈ మేరకు ముంబై కోర్టులో సీబీఐ క్లోజర్ రిపోర్ట్‌ను దాఖలు చేసింది. బాలీవుడ్ నటుడు సుశాంత్ మరణం వెనుకు ఎవరి పాత్ర లేదని, ఎటువంటి కుట్రలు జరగలేదని తెలిపింది. సుశాంత్ మరణంలో నటి రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర లేదని పేర్కొంది.

# వాణిజ్య ఒప్పందాలు వాస్తవం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలపై ఓవైపు చర్చ జరుగుతుండటం, ప్రతీకార వాణిజ్య సుంకాలకు అగ్రరాజ్యం అమెరికా గడువు విధించిన నేపథ్యంలో వాణిజ్య ఒప్పందాలు వాస్తవమని, అయితే భారత్ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అనే విధానాన్ని తాము అనుసరించనున్నామని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు చాలా కీలకమని, అయితే ఇందువల్ల ఒనగూరే ప్రయోజనాలను చాలా జాగ్రత్తగా బేరీజు వేసుకోవాలని ఒక మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో జైశంకర్ అన్నారు. ప్రధానంగా సున్నితమైన టెక్నాలజీ విషయంలో ఇలాంటి ఒప్పందాల వల్ల ఇరువైపులా ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. భారత ప్రభుత్వం ప్రస్తుతం మూడు కీలక వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరుపుతోందని జైశంకర్ తెలిపారు. వీటిలో ఒకటి యూఎస్‌తో జరురుతోందని చెప్పారు. "అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల్లో వాణిజ్య ఒప్పందాలు కీలకం. ఇప్పుడు వీటి ప్రాధాన్యత కూడా పెరిగింది. దీనిని భారత్ గుర్తించింది. ప్రస్తుతం, మనం మూడు వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరుపుతున్నాం. ఐరోపా సమాఖ్య, యూకే, అమెరికాతో ద్వైపాక్షిక ఒప్పందంతో చర్చలు జరుపుతున్నాం. న్యూజిలాండ్‌తో కూడా ఈ వారమే చర్చలు ప్రారంభించాం. మరి కొందరితో కూడా చర్చలు జరపనున్నాం" అని జైశంకర్ తెలిపారు. భారతదేశం "ఇండియా ఫస్ట్" విధానాన్ని




అనుసరించనుందని జైశంకర్ భరోసా ఇచ్చారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ఇండియా ఫస్ట్ పాలసీని అనుసరించనున్నట్లు చెప్పారు. గతంలో ఎక్కువగా ఆసియా దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏ)లు చేసుకునే వాళ్లమని, వాణిజ్యం పోటాపోటీగా ఉండేదని అన్నారు. అమెరికా ఫస్ట్ పాలసీలో భాగంగా డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రతీకార సుంకాలకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. భారత్‌తో మంచి సంబంధాలే ఉన్నాయని, అయితే భారత్ అధిక సుంకాలు విధిస్తోందని, ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు తప్పవని హెచ్చరించారు.

# ఇండియా గేట్, రాష్ట్రపతి భవన్.. అంతటా అంధకారం..

**న్యూఢిల్లీ:** దేశంలోని అన్ని చారిత్రక ప్రదేశాలకు ఉన్నట్టుండి ఒక్కసారిగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడాన్ని ఎప్పుడైనా చూశారా?. రాత్రివేళ ఎప్పుడూ కాంతులీనే ఈ ప్రాంతాల్లో అంధకారం అలముకుంటే ఎలా ఉంటుంది? ఇటువంటి దృశ్యం శనివారం కనిపించింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ఎర్త్ అవర్ సెలబ్రేషన్ 2025 కింద ఈ విధంగా చారిత్రక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. శనివారం సాయంత్రం ఇండియా గేట్, ఎర్రకోట, రాష్ట్రపతి భవన్, విక్టోరియా మెమోరియల్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్.. ఇలా దేశవ్యాప్తంగా ఉన్న పలు చారిత్రక ప్రదేశాలలో లైట్లు ఆపివేశారు. ఈ ఏడాది 19వ ఎర్త్ అవర్ ప్రపంచ జల దినోత్సవంతో పాటు జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంగీతకారుడు, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా హోప్ అండ్ హార్మొనీ రాయబారి శంతను మొయిత్రా తన సంగీత ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఎర్త్ అవర్ సందర్భంగా రాత్రి 8.30 గంటల నుండి 9.30 గంటల వరకు చారిత్రక ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలను ఆపివేయడం ద్వారా ఢిల్లీలో దాదాపు 269 మెగావాట్ల విద్యుత్తును ఆదా చేశారు. ఎర్త్ అవర్ అనేది విద్యుత్తును ఆదా చేసే ప్రచార కార్యక్రమం. ప్రజలు తమ దైనందిన జీవితంలో చిన్న చిన్న మార్పులు



చేసుకోవడం ద్వారా ప్రపంచంపై పడే భారాన్ని తగ్గించవచ్చని ఎర్త్‌డే చెబుతుంది. నీటిని ఆదా చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూమిని కాపాడవచ్చని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. ఈ ప్రచారానికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయి. గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన ఎర్త్ అవర్ సందర్భంగా 206 మెగావాట్ల విద్యుత్ ఆదా అయిందని పలు నివేదికలు చెబుతున్నాయి.

# పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్స్..

న్యూఢిల్లీ: అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్ సభ స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో సోమవారం నుంచి అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. సభాపతి ఆదేశంతో రెండు స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలని లోకసభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు లోకసభ సచివాలయం అనుమతి ఇచ్చింది. సోమవారం నుంచి ఈనెల 28 వరకు స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం కల్పించింది. ఈ క్రమంలో పార్లమెంటు ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు కోసం గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీ చేరుకున్నారు. అలాగే రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆదివారం సాయంత్రం ఢిల్లీ చేరుకోనున్నారు.

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ..

కాగా పార్లమెంట్ భవన్‌లో సోమవారం అరకు కాఫీ స్టాల్ ప్రారంభమవుతుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. శనివారం ఆమె ఫోన్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కోసం తాను ఢిల్లీ వెళ్తున్నట్టు చెప్పారు. అరకు కాఫీకి ఈ స్థాయిలో గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 139 అంగన్‌వాడీల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.20.80 కోట్లు మంజూరు చేసిందన్నారు. పీఎం జన్‌మన్ కింద జిల్లాకు 11 కేంద్రాలు మంజూరయ్యాయని వెల్లడించారు. వాటికి సంబంధించి 11 పోస్టులతో పాటు ఖాళీగా ఉన్న మరో 53 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్టు చెప్పారు. కొండ శిఖర గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నామన్నారు. డోలీలు మోతలు తప్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో తొలిసారిగా గిరి బజార్ ద్వారా గిరిజనులకు నిత్యావసర సరుకులు అందిస్తున్నామన్నారు. కంటైనర్ ఆసుపత్రిని కూడా ప్రారంభించామని చెప్పారు.

## ఆయన శారీరకంగా అలసిపోయారు మానసిక స్థిమితం కోల్పాయారు



**సమస్తిపూర్:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై జన్ సురాజ్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నితీష్ శారీరకంగా అలసిపోయారని, మానసిక పరిస్థితి సరిగా లేదని, దీంతో ఆయన పాలన విషయంలో రాజీపడుతున్నారని ఆరోపించారు. సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారంనాడిక్కడ మీడియాతో ప్రశాంత్ కిషోరో మాట్లాడుతూ...' 'నితీష్ కుమార్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన మిత్రపక్షం నేత సుశీల్ కుమార్ మోదీ తొలిసారి మాట్లాడారు. ఆ తర్వాత పలువురు బీహార్ మంత్రులు కూడా వ్యాఖ్యానించారు. గత జనవరి వరకూ నేను ఎలాంటి కామెంట్లు చేయలేదు. కానీ బీపీఎస్సీ నిరసనల తర్వాత నితీష్ కుమార్ మానసిక స్థితి క్షీణించిందని తెలిసింది. ఆ కారణంగానే రాష్ట్రంలో ఏమి జరుగుతోందో కూడా తెలియని పరిస్థితిలో ఆయన ఉన్నారు. ఆయన శారీరకంగా అలసిపోయారు. మానసికంగా ఫిట్‌నెస్‌తో లేరు. ఇందుకు సాక్ష్యం కావాలంటే ఆయన కౌన్సిల్‌లో మంత్రుల పేర్లు అడిగి చూడండి. ముఖ్యమంత్రి పదవికి నితీష్ కుమార్ రాజీనామా చేయడం మంచిది" అని సూచించారు. ఇందులో బీజేపీకి కూడా సమాన బాధ్యత ఉందని, నితీష్ కుమార్ మానసిక స్థితి కోల్పోయిన విషయం ప్రధానికి కానీ, హోం మంత్రికి కానీ తెలిసినట్టు లేదని అన్నారు.

**తేజస్వీదీ అదే మాట..**

కాగా, నితీష్ మానసిక, శారీరక దారుఢ్యాన్ని కోల్పోయారని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఇటీవల కాలంలో పలుమార్లు విమర్శలు గుప్పించారు. నితీష్ రాజీనామాకు డిమాండ్ చేశారు. ఒక కార్యక్రమంలో జాతీయ గీతం ఆలపిస్తుండగా నితీష్ మాట్లాడుతున్న వీడియోను గత గురువారంనాడు ఆయన షేర్ చేశారు. యువకులు, విద్యార్థులు, మహిళలు, వయోవృద్ధులను ప్రతిరోజూ అవమానించే ముఖ్యమంత్రి కనీసం జాతీయ గీతాన్నైనా అమానించకుండా ఉంటే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

## జాతరలో అపశ్రుతి.. కుప్పకూలిన 120 అడుగుల రథం



**బెంగళూరు:** కర్ణాటకలోని బెంగళూరు శివార్లలో ఊరేగింపు సందర్భంగా 120 అడుగుల రథం కూలిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అనేకల్‌లోని హుస్కూర్‌లో శనివారం మద్దురమ్మ జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా వంద అడుగులకుపైగా ఎత్తైన రెండు రథాలను ఆలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. కాగా, ఊరేగింపు సందర్భంగా రెండు రథాలను తాళ్ల సహాయంతో భక్తులు లాగారు. అయితే ఈదురు గాలుల వల్ల120 అడుగుల ఎత్తైన రథం అదుపుతప్పి ఒక పక్కకు కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి చెందగా.. పలువులు గాయపడ్డారు. వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మృతి చెందిన వ్యక్తిని తమిళనాడులోని హొసూర్‌కు చెందిన లోహిత్‌గా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఏడాది కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. ఇదే ఉత్సవంలో రథం కూలిపోవడంతో.. పార్క్ చేసిన అనేక వాహనాలు దెబ్బతిన్నాయి, అయితే, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

## నోట్ల కట్టల ఆరోపణలు నిరాధారం



**న్యూఢిల్లీ:** అగ్నిప్రమాదం సందర్భంగా తన ఇంట్లో నోట్ల కట్టలు దొరికాయన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు ఆయన సుదీర్ఘ లేఖ రాశారు. తనకు, తన కుటుంబానికి ఆ నగదుతో ఎలాంటి సంబంధం లేదని, తమపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, అర్థరహితమని తెలిపారు. "స్టోర్ రూంలో నేను కానీ, నా కుటుంబ సభ్యులు కానీ ఎలాంటి నగదు ఉంచలేదు. మాకు చెందిన నగదు దొరికిందన్న ఆరోపణల్లో వాస్తవం లేదు" అని యశ్వంత్ వర్మ తెలిపారు. కాలిన నోట్ల కట్టలు కనిపించాయంటూ చెబుతున్న విజువల్స్ తనపై బురదజల్లి, తన ప్రతిష్టను భంగపరచేందుకు జరిగిన కుట్రగా కనిపిస్తోందన్నారు. వీడియోలోని కంటెంట్ చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. ప్రమాద స్థలిలో కనిపించినట్టు చెబుతున్న కాలిన నోట్ల కట్టలను తాను ఎప్పుడూ చుడలేదని అన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఏ అప్లికేషన్లు, కార్డుల ద్వారానే జరిగాయన్నారు. కాలిన నోట్లుగా చెబుతున్న కరెన్సీని తాము ఎప్పుడూ చూడనే లేదని జస్టిస్ వర్మ వివరణ ఇచ్చారు. అగ్నిప్రమాదం జరిగిందని చెబుతున్న స్టోర్‌రూమ్‌లో పాడైపోయిన ఫర్నిచర్లు, బాటిల్లు, వాడిన కార్పెట్లు వంటివి మాత్రమే ఉంచేవాళ్లమని, మెయిన్ రెసిడెన్స్‌కు ఎలాంటి అనుసంధానం లేదని, కచ్చితంగా అది తన ఇంట్లో రూమ్ కాదని ఆయన తెలిపారు. మంటలను ఆర్పే సమయంలో తన కుటుంబ సభ్యులు, సిబ్బందిని భద్రతా కారణాలతో దూరంగా ఉండమని చెప్పారని, మంటలు చల్చార్చిన తర్వాత కూడా తమ సిబ్బంది, కుటుంబ సభ్యులకు అక్కడ ఎలాంటి కరెన్సీ కనిపించలేదని వర్మ తెలిపారు. స్టాఫ్ కార్వర్ట్స్ సమీపంలో కానీ, ఔట్ హౌస్ సమీపంలో కానీ బహిరంగంగా నగదు నిల్వ చేయాలనే ఆలోచన నమ్మశక్యం కాదని అన్నారు. కాలిన కరెన్సీ బస్తాలను తమకు చూపించడం కానీ, ఇవ్వడం కానీ జరగలేదన్నారు. కరెన్సీకి సంబంధించిన ఆధారాలు కూడా లేవన్నారు. ఒక న్యాయమూర్తి జీవితంలో వ్యక్తిత్వం, ప్రతిష్ట చాలా ముఖ్యమని, తన ప్రతిష్టకు భంగం కలిగించేలా ఆరోపణలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంపై విచారణ జరిపాలని సీజేఐ సంజీవ్ ఖన్నా నిర్ణయించారు. ఇందుకోసం మూడు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులతో త్రిసభ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కేసుల విచారణ పరంగా జస్టిస్ యశ్వంత్ వర్మకు ఎలాంటి బాధ్యతలు అప్పగించవద్దని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సీజేఐ ఆదేశించారు.

# కాంగ్రెస్ సర్కార్ అసమర్థ పాలనతోనే రైతులకు కష్టాలు

**సిద్దిపేట:** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు డిమాండ్ చేశారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో నిన్న(శనివారం) రాత్రి కురిసిన వర్షాలు, వడగండ్ల కారణంగా దెబ్బతిన్న పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. రైతు బంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సాయం చేశారు. వానా కాలం యాసంగి రైతుబంధు రూ. 15 వేలు వెంటనే విడుదల చేయాలి. పంటల బీమా ఉండే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదు. రైతులకు మూడు పంటల బీమా రాలేదు. రుణమాఫీ చేయలేదు ఇచ్చామని.. అబద్ధాలు ఆడుతున్నారు" అని కాంగ్రెస్‌పై హరీష్‌రావు మండిపడ్డారు. "రేవంత్ రెడ్డి అన్ని అబద్ధాలు ఆడుతున్నారు. ఎండల వల్ల పంటలు ఎండటం లేదు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళు లేక పంటలు ఎండిపోతున్నాయి. వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ఆర్థిక సాయం చేసి అందుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని హరీష్‌రావు పేర్కొన్నారు.




## నల్లగొండ జిల్లా
## గుండ్రాంపల్లిలో బర్డ్‌ఫ్లూ
### రెండు లక్షల కోళ్ల ఖననానికి చర్యలు.. 6కోట్ల మేర నష్టం

**చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకడంతో పశు సంవర్ధకశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పౌల్ట్రీఫ్రామ్‌లోని రెండు లక్షల కోళ్ల ఖననానికి చర్యలు చేపట్టారు. గుండ్రాంపల్లి గ్రామశివారుల్లో 15 ఏళ్లుగా వీఎస్‌కే పౌల్ట్రీఫ్రామ్ నిర్వహిస్తున్న వంగోటి బాలకృష్ణారెడ్డి.. ఈ నెల 17న సుమారు వెయ్యి కోళ్లు మృతి చెందడంతో పశు సంవర్ధకశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వీఎసకే పౌల్ట్రీఫ్రామ్ వైద్యులు, ప్రత్యేక బృందాలతో పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ ఈ నెల 18న పౌల్ట్రీఫ్రామ్‌ను తనిఖీ చేశారు. షెడ్లు, కోళ్లను పరిశీలించారు. ఈ పౌల్ట్రీఫ్రామ్‌లో మరణించిన కోళ్ల కళేబరాల నమూనాలను పరీక్షించిన హైదరాబాద్, భోపాల్ ల్యాబ్‌లు బర్డ్‌ఫ్లూ వల్లే అవి మరణించాయని ఈ నెల 19న నివేదిక ఇచ్చాయి. దీంతో రాష్ట్ర పశు సంవర్ధకశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆ శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది ఈ నెల 20న వీఎసకే పౌల్ట్రీఫ్రామ్‌కు చేరుకున్నారు. పీపీఈ కిట్లు ధరించి ప్రత్యేక వాహనాల్లో కోళ్లఫామ్‌లోకి వెళ్లి శనివారం సాయంత్రం వరకూ 1.14 లక్షల కోళ్లకు మత్తుమందు ఇచ్చి చంపేశారు. ఎక్స్‌కవేటర్‌తో కోళ్ల ఫామ్ మధ్య గల స్థలంలో పది అడుగుల లోతు గుంతలు తవ్వించి కోళ్ల కళేబరాలు, గుడ్లు పూడ్చి పెట్టారు. మొత్తంగా యజమానికి రూ.6 కోట్ల నష్టం వాటిల్లనున్నట్లు సమాచారం.

## తెలంగాణ విద్యా కమీషన్‌లో అర్బన్ నక్సల్స్



**కరీంనగర్ :** తెలంగాణ విద్యా కమీషన్‌లో అర్బన్ నక్సల్స్ ఉన్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ భూములమ్మి జీతాలు చెల్లించే పరిస్థితి వచ్చిందన్నారు. బీఅర్ఎస్ అధినేతకు బీదర్‌లో దొంగనోట్లు ముద్రించే ప్రెస్ ఉందని, దొంగనోట్ల వ్యాపారం చేసి ఎన్నికల్లో డబ్బులు పంచారని ఆరోపించారు. పదేండ్లు బీఅర్ఎస్ తెలంగాణ ప్రజలను మోసం చేసింది. ప్రభుత్వం భూములు అమ్మి జీతాలు ఇచ్చే పరిస్థితి తెచ్చింది. ఈ ప్రభుత్వంలో 15 నుండి 18 కమిషన్ పెంచారు. కమిషన్ ఇచ్చిన వారికే బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని విమర్శించారు.

# బీజేపీవైపు దక్షిణాది

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నాయి. తమిళనాడులో కుటుంబ, అవినీతి పాలన నడుస్తోంది. డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. బీజేపీపై తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం. కుటుంబ, అవినీతి పార్టీలు మోదీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ఎలాంటి వివక్ష లేకుండా అన్ని రాష్ట్రాలు అభివృద్ధి జరగాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. తండ్రీకొడుకులు అక్కడ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. భాషల పేరు మీద దక్షిణాదికి అన్యాయం చేయాలని బీజేపీ అనుకోవడం లేదు. దక్షిణాది ప్రజలు బీజేపీవైపు చూస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు డీలిమిటేషన్ మీటింగ్ పెట్టారు. కాంగ్రెస్ కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ, కర్ణాటకలో అధికారం బీజేపీదే. డీలిమిటేషన్ చేయాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాలి. ఇంకా జనాభా లెక్కల సేకరణే జరగలేదు' అని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్ గురించి గతంలో ఉన్న చట్టాలు కాంగ్రెస్ తీసుకొచ్చినవే. ఏదో జరిగిపోతుందని కేటీఆర్, రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఆరు గ్యారంటీలపైన రేవంత్ దృష్టి పెడితే బాగుంటుంది. నిన్న జరిగిన సమావేశంలో ఆయా రాజకీయ పార్టీలు వారి స్వప్రయోజనం కోసం మాట్లాడుతున్నాయి. గతంలో ఇవే రాజకీయ పార్టీలు రాజ్యాంగం మారుస్తారని ప్రచారం చేశారు. ఏది జరిగినా ఏ ప్రాంతానికి అన్యాయం జరగదు. అవినీతి, కుటుంబ పార్టీలు చేస్తున్న వాటిని ప్రజలు తిప్పికొట్టాలి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య సయోధ్యని కుదుర్చే పనిలో ఎంఐఎం ఉంది అని వ్యాఖ్యలు చేశారు.



# సహాయక చర్యలపై రేవంత్ ఆరా..

-మొదటిపేజీ తరువాయి

లేకుండా పోయింది. మార్చి 9వ తేదీన ఒక్క మృతదేహం మాత్రమే దొరికింది. అది గుర్‌ప్రీత్‌సింగ్ మృతదేహంగా నిర్ధారించారు. మిగతా ఏడుగురి మృతదేహాల ఆనవాళ్ల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీలో అనుమానిత ప్రాంతాలుగా %ణ1-ణ%2 మార్క్ చేసి.. విస్తృతంగా తవ్వకాలు జరుపుతున్నారు. దేశంలోని అత్యుత్తమ ఏజెన్సీలతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నా పురోగతి కనిపించట్లేదు. ఈ సొరంగం ప్రమాదం దేశంలోనే అరుదైనదిగా నిపుణులు చెబుతున్నారు. భారీగా వస్తున్న ఊటనీరు, బురదతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. సొరంగంలో 13.85వ కి.మీ. వద్ద పైకప్పు కూలింది. మట్టి, రాళ్లు, బురద, సీసీ సెగ్మెంట్స్, నీరు, టీబీఎం శిథిలాలన్నీ సొరంగంలో 11వ కి.మీ. నుంచి 13.85 కి.మీ. వరకు పేరుకుపోయాయి. నిమిషానికి 5 వేల లీటర్ల నీటి ఊట వస్తుండటంతో మట్టి తడిసి చాలా గట్టిగా మారింది. తవ్వాల్సిన మట్టి గట్టిగా ఉండటం, పైకప్పు బలహీనంగా ఉండటంతో చాలా జాగ్రత్తలు తీసుకుంటూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. తమవారు సురక్షితంగా బయటకు వస్తారని ఎదురు చూసిన కుటుంబ సభ్యులకు, బంధువులకు.. గుర్‌ప్రీత్ సింగ్ మృతదేహం చూశాక ఆ ఆశలు ఆవిరైపోయాయి. నెల రోజుల తర్వాత కూడా మృతదేహాల కోసం బాధిత కుటుంబాలు టన్నెల్ వద్దే ఎదురుచూపులు చూస్తున్నాయి.



## కేటీఆర్ కాన్వాయ్‌లో అపశ్రుతి

**కరీంనగర్, మార్చి 23:** కరీంనగర పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌లో ఆదివారం అపశృతి చోటు చేసుకుంది. మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో మహిళా కానిస్టేబుల్ పద్మజా కాలు విరిగింది. దీంతో పార్టీ శ్రేణులు వెంటనే ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరా తీశారు. మహిళా కానిస్టేబుల్ పద్మజకు వెంటనే వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు. రేవంత్ రెడ్డి 14 నెలల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో వెనకబాటు చెందిందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఉచిత పథకాల పేరుతో హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా హామీలకు రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు. ఆ క్రమంలో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులోభాగంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని ఆయన నిర్ణయించారు. ఆ క్రమంలో ఇప్పటికే కేటీఆర్.. సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఇక మార్చి 23వ తేదీన కరీంనగర్‌లో కేటీఆర్ పర్యటిస్తున్నారు. మరోవైపు టీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు కావొస్తుంది. ఈ నేపథ్యంలో కరీంనగర్ వేదికగా రజితోత్సవ సభ ఏర్పాటు చేసేందుకు బీఆర్ఎస్ అగ్రనాయకత్వం నిర్ణయించింది. ఈ సభను మార్చి 27వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించాలని భావిస్తుంది. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించడమే కాకుండా.. ఈ సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కసరత్తు చేస్తుంది. అందులోభాగంగా ఆదివారం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తోపాటు ఆ పార్టీలోని పలువురు కీలక నేతలు కరీంనగర్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో చిన్నపాటి ప్రమాదం చోటు చేసుకుంది. కేటీఆర్ రాక సందర్భంగా విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ పద్మజను బీఆర్ఎస్ కార్యకర్త వాహనం ఢీ కొట్టింది. దీంతో ఆమె కాలు విరిగింది.

## రెచ్చిపోయిన సైకో..
## కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న ఓ కుటుంబం..

**హైదరాబాద్:** పోచారం ఐటీ కారిడార్ సైకో దాడి ఘటన లో ఓ చిన్నారి మృతిచెందింది. శనివారం నాడు రోడ్డుపై వెళుతున్న పలువురిపై సైకో విచక్షణారహితంగా దాడి చేశాడు. కత్తితో ఇష్టం వచ్చినట్లు గాయపరిచాడు. ఇదే క్రమంలో చిన్నారిపైనా సైకో దాడి చేశాడు. కత్తితో శరీర భాగాలపై పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో బాలికను హుటాహుటిన గాంధీ ఆస్పత్రికి తరలించారు తల్లిదండ్రులు. అయితే చికిత్సపొందుతూ చిన్నారి ఇవాళ(ఆదివారం) మృతిచెందింది. ఆమె మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి వారు సమాజంలో తిరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటన స్థానికుల హృదయాలను తీవ్రంగా కలచివేసింది.



అసలేం జరిగిందంటే..

హైదరాబాద్ పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిన్న(శనివారం) ఓ సైకో వీరంగం సృష్టించాడు. సూర్య ఆస్పత్రి వద్దకు వచ్చిన సైకో కాసేపు అటూఇటూ కలియ తిరిగాడు. అనంతరం రాళ్లు, కర్రలతో అక్కడ పార్క్ చేసిన కార్లపై దాడి చేశాడు. అతని చేష్టలను చూసిన స్థానికులు, కార్ల యజమానులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయితే ప్యాంట్‌లో దాచుకున్న కత్తిని ఒక్కసారిగా బయటకు తీసిన సైకో.. అందరిపైనా దాడికి తెగబడ్డాడు. కనిపించిన ప్రతి ఒక్కరినీ దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ ఘటనలో పలువురు యువకులు, మహిళలు, చిన్నారులకు తీవ్రగాయాలు అయ్యాయి. వారిని స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అంతా కలిసి ఎట్టకేలకు సైకోను బంధించారు. తాళ్లతో కట్టేసి స్పృహతప్పి పడిపోయేంతగా కొట్టారు. సమాచారాన్ని వెంటనే పోచారం సీఐ రాజు వర్మకు అందించగా ఆయన ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో గాయపడి చికిత్సపొందుతున్న చిన్నారి మరణించింది. మిగతా బాధితులు చికిత్సపొందుతున్నారు.

## దక్షిణ తెలంగాణను కేసీఆర్ ముంచాడు



-మొదటిపేజీ తరువాయి

మూడు జిల్లా పరిషత్‌లను గెలుస్తాం. ఎస్ఎల్‌బీసీ సొరంగాన్ని వైఎస్సార్ చొరవతో ప్రారంభించుకున్నాం. ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం బాధాకరం. ఎస్ఎల్‌బీసీ సొరంగంపై రేపు(సోమవారం) సీఎం సమీక్షించనున్నారు. 85 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెల్లంలను కేసీఆర్ పూర్తి చేయలేదు" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 30న ఉగాది నుంచి రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తున్నామని.. సీఎం చేతుల మీదుగా హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. 80 శాతం ప్రజలు రేషన్ బియ్యాన్ని తినడం లేదు. రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులు అమ్ముకుంటున్నారు. తెలంగాణలో 84 శాతానికి సన్నబియ్యం ఉచితంగా ఇవ్వబోతున్నాం" అని ఉత్తమ్ తెలిపారు.

## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం..

**హైదరాబాద్:** నార్సింగీ ఔటర్ రింగ్ రోడ్డుపై ఆదివారం తెల్లవారుజామున కారు బీభత్సం సృష్టించింది. మితిమీరిన వేగంతో కారు డివైడర్‌ను ఢీ కొట్టి పల్టీలు కొట్టి.. అవతల వైపు ఎదురుగా వెళుతున్న టాటా సఫారి కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ అనంద్ కామ్లే అనే వ్యక్తి అక్కడే మృతి చెందాడు. అలాగే టాటా సఫారి కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులను హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మితిమీరిన వేగంతో కారు రావడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి గచ్చిబౌలి వెళుతున్న కారు.. నార్సింగీ వద్దకు రాగానే అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టింది. అవతల వైపు గచ్చిబౌలి నుండి ఎయిర్ పోర్ట్ వైపు వెళుతున్న టాటా సఫారీ కారును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కార్లు డ్యామేజ్ అయ్యాయి. మృతి చెందిన క్యాబ్ డ్రైవర్ రాజేంద్రనగర్ శివరాంపల్లికి చెందిన ఆనంద్ కాంబ్లీగా గుర్తించారు. ఆనంద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించిన నార్సింగీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# తాను కేసీఆర్ అంత మంచోడిని కాదు

కరీంనగర్ జిల్లా పోరాటాల పురిటిగడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గారికి కరీంనగర్ జిల్లా అంటే సెంటిమెంటని, కరీంనగర్ నుంచి ఏ పని మొదలుపెట్టినా విజయవంతం అయితది అనే విశ్వాసం కేసీఆర్ గారికి ఉన్నదని, కాబట్టే పార్టీ పెట్టిన తర్వాత మొదటి బహిరంగ సభ సింహగర్జణ 2001 మే 17న ఎస్ఆర్ఆర్ కాలేజీలో పెట్టారని కేటీఆర్ చెప్పారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన గడ్డ కరీంనగర్ గడ్డ అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ నుంచి ఏ పని మొదలుపెట్టినా విజయవంతం అయితదని, అందుకే పార్టీ కార్యకర్తల తొలి సమావేశాన్ని కూడా కరీంనగర్‌లోనే పెట్టామని చెప్పారు. నాడు 'తెలంగాణ ఉద్యమం ఏడున్నది..? వైఎస్ సంక్షేమ పథకాల గాలిలో కొట్టుకుపోయింది' అని అప్పటి పీసీసీ అధ్యక్షుడు పిచ్చి ప్రేలాపనలు చేస్తే.. కేసీఆర్ ఉద్యమ ఊపు చూపించడానికి కరీంనగర్‌లో తన ఎంపీ పదవికి రాజీనామా చేసి మళ్లీ బరిలో దిగారని గుర్తుచేశారు. అప్పుడు కేసీఆర్‌ను ఏకంగా 2 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించి కరీంనగర్ దమ్మేందో చూపెట్టిన గడ్డ కరీంనగర్ గడ్డ అని కొనియాడారు. పోరాటాల పురిటిగడ్డ ఈ కరీంనగర్ గడ్డ అని ప్రశంసలు కురిపించారు.

బీఆర్ఎస్ పార్టీ ఒక ప్రత్యేకమైన పార్టీ అని, ఈ దేశంలో ఎన్నో పార్టీలు పుట్టినయ్.. మాయమైపోయినయ్.. అని, ఉద్యమ పార్టీగా పుట్టి పదేళ్లు అధికార పార్టీగా వెలుగొందిన పార్టీ అని కేటీఆర్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల తలరాతలు మార్చిందని అన్నారు. గత 16 నెలల నుంచి అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తూ ప్రతిపక్ష పార్టీ అంటే ఎట్లుండాల్నో చాటిచెబుతోందని చెప్పారు. మన పార్టీ పుట్టింది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనే ఒకే ఒక్క లక్ష్యంతోనని, 25 ఏళ్ల క్రితం 2001 ఏప్రిల్ 27న పెద్దలు కేసీఆర్ గారి నాయకత్వంలో జయశంకర్ గారి లాంటి ఎంతో మంది మహానుభావుల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ పురుడుపోసుకున్నదని గుర్తుచేశారు.

**ఇయ్యాల భూమికి జానెడున్నోడు, మూడు ఫీట్లున్నోడు ఎగిరెగిరి పడుతున్నడు**

కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ పార్టీలు రెండూ తెలంగాణ ప్రజలను ఏళ్లుగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఇవాళ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కేటీఆర్ లేచి నిలబడి మైకు అందుకోగానే జనం సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపైనా, రేవంత్‌రెడ్డిపైనా, బీజేపీపైన విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టిన సందర్భాన్ని గుర్తుచేశారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టినప్పుడు చేసిన వాగ్ధానాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. 'తాను గొంగలి పురుగునైనా ముద్దాడుతా.. కుష్ఠురోగినైనా కౌగిలించుకుంటా.. ఆరెస్సెస్ నుంచి ఆర్ఎస్‌యూ దాకా, లెఫ్ట్ నుంచి రైట్ దాకా అన్ని పార్టీలను కలుపుకుపోతా.. మీరు ఓట్లేసి మమ్మల్ని ఎంపీలు, ఎమ్మెల్యేలు చేస్తే ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధిస్తా.. మధ్యలో తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి..' అని నాడు కేసీఆర్ చెప్పిన సందర్భాన్ని గుర్తుచేశారు. అంతటి చిత్తశుద్ధితో కేసీఆర్ పార్టీ పెట్టారని అన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో సమాజ మార్పుకు పోరాడాలి

సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజు




**మందమర్రి,మార్చి23(సూర్యరేఖ)** కామ్రేడ్ భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తిని ఉనికిపుచ్చుకుని సమ సమాజ మార్పు కొరకు యువత పోరాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్,పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంథోనీ దినేష్,లు పిలుపు నిచ్చారు.షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,షుక్ దేవ్,ల 94వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సామ్రాజ్యవాదు లు భారతదేశాన్ని ఆర్థిక దోపిడికి గురి చేయడంతో పాటు రాజకీయంగా, సాంఘికంగా ప్రజల్ని నిలువు దోపిడీ చేశారన్నారు. బాల్యం నుండే భగత్ సింగ్ విప్లవ స్ఫూర్తిని నింపుకొని తన నిండు జీవితాన్ని దేశం కోసం అర్పించిన గొప్ప త్యాగజీవి అని అన్నారు. నవ్వుతూనే ఉరికంబమెక్కిఈ దేశంలో విప్లవం విజయవంతం కావాలని నినదించిన ఉక్కు యువ నాయకులు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్,లని అన్నారు.నేడు యువత దేశంలో పెరిగిపోతున్న మతోన్మాదాన్ని,కార్పొరేట్ మతోన్మాదాన్ని బొంద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో నిరుద్యోగం,ఆర్థిక సంక్షోభం, పేదరికం విలయతాండవం చేస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం మతాన్ని అడ్డం పెట్టుకొని పాలన సాగిస్తుందని వారు విమర్శించారు. ప్రజలు ముఖ్యంగా యువకు లు ఈ దేశం గురించి ఆలోచించి దేశభక్తియుత పోరాటాలతో ముందు నిలవాలని సూచించారు. కార్పొరేట్ మతోన్మాదాన్ని పాతారేసేందుకు యువకులు,ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దేశంకోసం, దేశప్రజల బతుకులు మార్చడానికి ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బండారి రాజేశం, అందుగుల పేట గ్రామ కార్యదర్శి తాళ్ల పెల్లి వీరయ్య,సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు వెల్డి ప్రభాకర్,హేమచంద్, నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల రజితోత్సవ వేడుకలు..



**మంచిర్యాల టౌన్,మార్చి 23 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలోని కేంబ్రిడ్జ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆనందోత్సవాల నడుమ రజితోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు గత స్మృతులను స్మరించుకుంటూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నాడు తరగతిలో అల్లరి చేసిన రోజులు,గురువులు నేర్పిన క్రమశిక్షణ,వారు ఉపయోగించిన ఊత పదాలు, దండించిన విధానం గుర్తు చేస్తూ మధురానుభూతుల్లో మునిగిపోయారు.అనంతరం తమ జీవితాల్లో మలుపు తిప్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించిన విద్యార్థులు పూల మాల వేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు.గ్రూప్ ఫొటోలు,సెల్ఫీలు తీసుకుంటూ జ్ఞాపకాలను మదిలో నింపుకున్నారు. మహాసమ్మేళనాలు జరుపుకోవడం వల్ల స్నేహబంధం పటిష్టం అవుతుందని అభిప్రాయపడ్డారు.

## ఇఫ్తార్ విందు ఇచ్చిన జంగి కాంగ్రెస్ నాయకులు



**ఆందోల్,మార్చి23(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగి కె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ పెద్దలకు సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఆ అల్లదయతో ఇంకా చాలా పెద్ద పదవులు రావాలని కాంగ్రెస్ నాయకులు మైనార్టీ పెద్దలు సోదరులు మొక్కులు మొక్కి వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాపు విట్టల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒగ్గు శ్రీనివాస్,కవనం పాండు,లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి దత్తు పాల్గొన్నారు.

# నాయకులు గాలికి తిరగకుండా గనులలోకి దిగి పని చేయాలి

## సీఐటీయూ నాయకులు




**రామకృష్ణాపూర్,మార్చి23(సూర్య రేఖ)** నాయకులు గాలికి తిరగ కుండా గనులలోకి దిగి వారి పని వారు చేసినప్పుడే కార్మికులపై పని ఒత్తిడి ఎలా ఉందని తెలుస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్ష,కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి,అల్లి రాజేందర్ లు అన్నారు.ఆదివారం రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ గనులకు చెందిన ముగ్గురు యువ కార్మికులు సిఐటియు యూనియన్ లో చేరగా వారికి బ్రాంచ్ ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఏరియా పరిధిలో ఇటీవల కాలంలో తరచుగా గనులలో ప్రమాదాలు జరుగుతున్నాయని,కొన్నింటికి రిపోర్టులు రాయకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.గెలిచిన సంఘాలు తమ వంతు బాధ్యతగా కార్మికులకు అండగా ఉండకపోగా యాజమాన్యానికి అనుకూలంగా మారి కార్మికులకు నష్టం జరిపే ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని వెంటనే మానుకోవాలని సూచించారు.యాజమాన్యం తమకు అనుకూలంగా ఉన్నప్పుడు ఒకలా అనుకూలంగా లేకపోతే మరోలా ప్రవర్తించడం మానుకొని కార్మికుల పక్షాన యాజమాన్యాన్ని ప్రశ్నిస్తూ ముందుకు పోవాలని వారు హితవు పలికారు.గత మూడు నెలలుగా ఏరియాలో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించినప్పటికీ పలు సమస్యలు పెండింగ్లోనే ఉన్నాయని వాటిపై ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఎండలు ముదురుతున్నప్పటికి సమయ వేళల మార్పుపై,మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడంపై గుర్తింపు సంఘం స్పందించకపోవడం సరికాదని వెంటనే పనివేళల మార్పుకు కృషి చేయాలన్నారు.ఇటీవల సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై పెంచుతున్న అవగాహన గమనించి పెద్ద ఎత్తున యువ కార్మికులు యూనియన్ లో చేరుతూ యూనియన్ను బలోపేతం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ డి సురేష్,లింగాల రమేష్,ఆయిందాల శ్రీనివాస్,ఆదర్శ్,పి నాగరాజు,ఆమిన్, మహేందర్,నాగవెల్లి శ్రీధర్,సత్యనారాయణ,పంగ మల్లేష్,సీనియర్ నాయకులు అలవల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ సమావేశం

కైలాస్ శ్రీనివాసరావు




**కామారెడ్డి,మార్చి23(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ జిల్లా ప్రిపరేషన్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మో హన్,జుక్కల్ శాసనసభ్యులు లక్ష్మీకాంతారావు,బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన ఎన్ఎస్ యుఐ బీసీ సెల్,మైనార్టీ సెల్,ఎస్సీ సెల్, ఎస్సీ సెల్ సేవాదళ్ అనుబంధ సంస్థలు,మండల కాంగ్రెస్,పట్టణ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశం విజయవంతం చేయాలని కైలా శ్రీనివాసరావు తెలిపారు.

# సుంకాలపై సమష్టి పోరాటం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ షేక్ స్పియర్‌ను చదివారో లేదో గాని ఆ మహాకవి మాటలలోని సత్యాన్ని బాగానే గ్రహించారు: 'స్నేహంలో చిత్తశుద్ధిలేని ముఖస్తుతి ఉన్నది'. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయిన తన స్నేహితుడు డోనాల్డ్ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తిన మోదీ వలసలు, వీసాలు, వాణిజ్య సమతుల్యత, సుంకాలు, అణు ఇంధనం, దక్షిణ చైనా సముద్రం, బ్రిక్స్, క్వాడ్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మొదలైన అంశాలపై స్వదేశానికి అనుకూలంగా ట్రంప్‌తో సంప్రతింపులు జరపగలననే ఆశాభావంతో ఉన్నారు. అధ్యక్షుడు ట్రంప్ నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటారు. అంతకు మించి ఉండరు. ప్రధానమంత్రి నరేంద్రీ మోదీ మూడో పదవీ కాలం ఇంకా నాలుగు సంవత్సరాలు ఉన్నది. మరోసారి కూడా ప్రధానమంత్రి కావాలని ఆయన ఆశిస్తున్నారని చెప్పవచ్చు. అయితే నాలుగు సంవత్సరాల ఉమ్మడి వ్యవధిలో సమస్యలు అన్నిటినీ పరిష్కరించడం సాధ్యం కాదన్నది స్పష్టం. రాబోయే అమెరికా ప్రభుత్వం రిపబ్లికన్ పార్టీది అయినా, డెమొక్రాటిక్ పార్టీది అయినా ట్రంప్ విధానాలను కొనసాగించక పోవచ్చు. ఈ సంభావ్య పరిణామమే భారత్‌కు మొదటి పాఠం కావాలి. ప్రభుత్వాధినేతల మధ్య వ్యక్తిగత స్నేహ సంబంధాలకు అతీతంగా పరిస్థితులను సమగ్రంగా చూడాలి. ట్రంప్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? ఆయనకు ఒక స్నేహితుడు ఎప్పుడు శత్రువు అవుతాడో, ఒక శత్రువు ఎప్పుడు మిత్రుడు అవుతాడో ఎవరూ చెప్పలేరు. పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రధాని మోదీ ఘనంగా ప్రశంసించారు. ఆయన వినమ్రతను, కష్టాల నుంచి బయటపడగల శక్తిని బాగా మెచ్చుకున్నారు. ద్వితీయ పర్యాయం అధ్యక్ష పదవీ కాలంలో సాధించాల్సిన లక్ష్యాల విషయమై ట్రంప్ మొదటిసారి కంటే బాగా సన్నద్ధమయ్యారని మోదీ అన్నారు. ఆయనకొక మార్గదర్శక ప్రణాళిక ఉన్నదని, వేసే ప్రతి అడుగు లక్ష్య పరిపూర్తికి తోడ్పడేదిగా ఉంటుందని మోదీ అన్నారు. మోదీ ఇంకా ఇలా అన్నారు: 'తాను నిర్దేశించిన లక్ష్యాలను సాధించగల శక్తిమంతమైన పాలనాదక్షుల బృందానికి బాధ్యతలు అప్పగించారు. సమర్థులైన ఆ అధికారులు అధ్యక్షుడు ట్రంప్ దార్శనికతను అమలుపరచగలరని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను'. అమెరికా ప్రజలు అందరూ ఈ ప్రశంసతో ఏకీభవించకపోవచ్చు. సెనెటర్లు, ప్రతినిధుల సభ సభ్యులు అందరూ ఆయా ప్రభుత్వ విభాగాలకు ట్రంప్ ఎంపిక చేసుకున్న అధికారులు అందరూ శక్తి మంతులని, పాలనా దక్షులని భావించడం లేదు. ట్రంప్ దార్శనికత అమెరికాకు గానీ, ప్రపంచానికిగానీ శ్రేయస్సును సమకూర్చేదని అమెరికా ప్రజలు అందరూ భావించడం లేదు. డోనాల్డ్ ట్రంప్ తన దార్శనికతను అమలుపరచడమనేది భారత్‌కు శుభవార్త కాబోదు. తన లక్ష్యాల పరిపూర్తిలో ట్రంప్ సఫలమయితే దాని పర్యవసానాలు భారత్‌కు ఎలా ఉంటాయో చూద్దాం: సరైన పత్రాలు లేకుండా అమెరికాకు వలస వెళ్లిన భారతీయులు (దాదాపు 7 లక్షల మంది అని అంచనా) దాదాపుగా అందరినీ తిరిగి భారత్‌కు పంపించి వేస్తారుబీ అమెరికాలో గ్రీన్‌కార్డ్ ఉన్న భారతీయులకు అమెరికా శాశ్వత పౌరసత్వాన్ని నిరాకరించే అవకాశమున్నదిబీ విద్యార్థులు, వృత్తి నిపుణులకు జారీ చేసే హెచ్ 1బి వీసాల జారీని గణనీయంగా తగ్గించివేస్తారుబీ హార్లే డేవిడ్‌సన్ బైక్‌లు, భౌర్బన్ విస్కీ, జీన్స్, ఇతర అమెరికన్ సరుకులపై దిగుమతి సుంకాలను తగ్గించడం భారత్‌కు అనివార్యమవుతుందిబీ భారత్ నుంచి అల్యూమినియం, ఉక్కు ఎగుమతులు, బహుశా ఇంకా ఇతర భారతీయ సరుకులపై అమెరికా భారీ స్థాయిలో సుంకాలు విధించే అవకాశమున్నదిబీ భారత్‌లో ఉద్యోగాలను సృష్టించే పరిశ్రమలను నెలకొల్పకుండా అమెరికన్ ప్రైవేట్ పెట్టుబడులను నిరుత్సాహపరుస్తారు. అంతర్జాతీయ సంబంధాలలో ట్రంప్ పోకడల విషయాన్ని చూద్దాం. పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటే నరేంద్ర మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? ఆ సముద్ర మార్గంలో భారత్, ఇతర దేశాల ఓడల రాకపోకలకు అనుమతించినంతవరకు ఎవరూ నిరసన తెలుపకపోవచ్చు. అయితే పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకోవడమనేది నిస్సందేహంగా ఒక దురాక్రమణే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమే. గ్రీన్‌ల్యాండ్‌ను ఏదో ఒక విధంగా అమెరికా స్వాయత్తం చేసుకుంటే మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? గ్రీన్‌ల్యాండ్ మనకు సుదూరంలో ఉన్న దీవి కనుక, అమెరికా చర్యకు మనం ఆందోళనపడవలసిన అవసరం లేదని భారత్ భావిస్తుందా? కొన్ని 'దురాక్రమణలను' క్షమించవచ్చుగానీ రష్యా మరిన్ని ఉక్రెయిన్ ప్రాంతాలను, తైవాన్‌ను చైనా స్వాధీనం చేసుకుంటే భారత్ ఏ విధంగా ప్రతిస్పందిస్తుంది? ఆక్సాయిచిన్, అరుణాచల్‌ప్రదేశ్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు చైనా ప్రయత్నిస్తేనో?! భారత్, చైనాల మధ్య యుద్ధం తప్పక సంభవిస్తుంది. ఆ యుద్ధంలో మనకు మద్దతుగా ఏ దేశం నిలబడుతుంది? ఆధునిక దౌత్యం వ్యక్తిగత స్నేహాలను మించిన వ్యవహారం. డెమొక్రాటిక్ పార్టీతో నెలకొల్పుకున్న స్నేహ సంబంధాలను వదులుకుని ట్రంప్ పార్టీకి మోదీ మళ్లీ ప్రాధాన్యమిస్తారా? ఏది ఏమైనా జనవరి 20, 2029 తరువాత ట్రంప్ అధికారంలో ఉండరు. తదుపరి అధ్యక్షుడు డెమొక్రాటిక్ పార్టీకి చెందిన నాయకుడు కావచ్చు. గత పది సంవత్సరాలుగా దేశీయ పరిశ్రమల సంరక్షణ విధానానికి నరేంద్ర మోదీ ఎనలేని ప్రాధాన్యమిస్తున్నారు. ఆయన దాన్ని ఘనంగా ఆత్మనిర్భరత అని చాటుతున్నారు.

# అనుమానితులను తనిఖీ చేసిన ఎస్సై గంగారం





**బెల్లంపల్లి,మార్చి23 (సూర్యరేఖ)** వెంకటాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాల అమ్ముతున్నట్లు సమాచారం మేరకు వెంకటాపూర్ లోని కొందరి అనుమానితుల ఇండ్లను కన్నేపల్లి ఎస్సై గంగారం ఆధ్వర్యంలో తనిఖీలు చేయడం జరిగింది.కన్నెపల్లి మండల ప్రజలు నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని,పర్యావరణంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందని,కాబట్టి ఎవరు కూడా ఇలాంటి నకిలీ విత్తనాలలు అమ్మడం,కొనడం కానీ చేయకూడదని అదే విధంగా ఏ గ్రామంలోనైనా ఈ నకిలీ విత్తనాలు అమ్మినట్లు ప్రజలకు తెలిస్తే వెంటనే పోలీలకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నేపల్లి పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బానోదయ హైస్కూల్ గ్రాడ్యూయేషన్ డే, కల్చరల్ ఫేస్ట్..



**రాజేంద్రనగర్,మార్చి23** విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు తల్లిదండ్రులు సహకరించాలని రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షులు ఎం.ప్రభాకరచారి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ పాండురంగ నగర్‌లోని భానోదయ హైస్కూల్‌లో జరిగిన గ్రాడ్యుయేషన్ డే,కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఇది వారి జీవితాలలో మరుపురాని ఘట్టంగా మిగిలిపోతుందన్నారు. చదువుతోపాటు క్రీడా పోటీలలో సాంస్కృతిక కార్యక్రమాలలో బానోదయ హైస్కూల్ విద్యార్థులు ఎంతోగానో రాణిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణ విద్యార్థి సంఘం అధ్యక్షులు జంపాల రాజేష్ మాట్లాడుతూ. విద్యార్థులకు ఏ ఏ రంగాలలో ఇష్టం ఉందో దానిని గుర్తించి తల్లిదండ్రులు ఆయా రంగాలపట్ల వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడలు సాంస్కృ తిక కార్యక్రమాల పట్ల కూడా అనేక ప్రోత్సహాలను అందిస్తుందన్నారు. అనంతరం రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల కోశాధికారి ఎస్. ఆర్ రజనీకాంత్ మాట్లాడుతూ. విద్యార్థులను పాఠశాలలకు పంపిస్తున్న తల్లిదండ్రుల కృషి ఎంతో గొప్పదన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల చదువు పట్ల చూపిస్తున్న శ్రద్ధాక్తులు వెల కట్టలేనివని తెలిపారు. భానోదయ హైస్కూల్ కరస్పాండెంట్ బి.భాస్కర్ మాట్లాడుతూ. తల్లిదండ్రుల సహకా రంతో 20 సంవత్సరాలుగా పాండురంగానగర్‌లో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జలాల్ బాబా నగర్ బ్రాంచ్ విద్యార్థులతో పాటు పాండురంగ నగర్ లోని భానోదయ హైస్కూల్ విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగిందన్నారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సాహక సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. నాసా పోటీ పరీక్షలలో రాణించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికెట్,లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం రీసెర్చ్ స్కాలర్ సతీష్,భానోదయ హైస్కూల్ నిర్వాహకురాలు బి.భవాని,రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి జి.శరవన్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ అప్పారెడ్డి గూడెం భీమయ్యతో పాటు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని శాసనమండలి వైస్ చైర్మన్ కు వినతి





**ఉప్పల్,మార్చి23 (సూర్యరేఖ)** రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక రామంతపూర్ హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కొంపెల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్,లను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. రామంతపూర్ హబ్సి గూడ డివిజన్లో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించవలసిందిగా ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ప్రతిదులు కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సభ్యులు పీసరి శంకర్, కల్మకాళ్ళ లింగం,కటికల చంద్రకాంత్, గాజుల ప్రవీణ్ కుమార్,కొరిమి దినేష్,గాజుల సురేష్ కొంపల్లి మనోజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొండకల్ గ్రామ అధ్యక్షుడు బద్దం రామ్ రెడ్డి



**శంకర్ పల్లి,మార్చి 23(సూర్యరేఖ)** మెదక్ పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావుకు కొండకల్ గ్రామ బిజెపి అధ్యక్షుడు బద్దం రామ్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వారు మాట్లాడుతూ...దేశ ప్రతిష్టతకు గుర్తింపుగా,దేశాన్ని ఒక అత్యున్నత స్థానంలో నిలబెట్టడానికి మీరు ఒక పునాదిరాయిగా ఉంటూ భావితరాలకు దేశాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మంచి వాక్చాతుర్యం గల వ్యక్తి,దేశ ప్రజలకు ఒక న్యాయవాదిగా అండగా ఉంటూ,పటిష్టమైన భారతదేశాన్ని ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర వహిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని కొనియాడాడు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డి,అమరేందర్ రెడ్డి,రాజు, మైసయ్య శ్రీకాంత్, నాయక్,మల్లేష్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

### చిలుకానగర్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మార్చి23(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ చౌరస్తాలో యూత్ కాంగ్రెస్ చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు నవకాంత్ ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆదివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రారంచారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన నవకాంత్ ని అభినందిస్తున్నట్లు చెప్పారు.చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు.చిల్కానగర్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యూత్ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్,బజారు జగన్నాథ్ గౌడ్,ఆగంరెడ్డి,కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్ నాళవేలి మహేష్ ముదిరాజ్,ఓర్సు పెంటయ్య,అమర్,సత్యం, శివ, తూర్పాటి జంగయ్య, సుడుగు భాస్కర్ రెడ్డి, జగదీష్,శ్రీరాములు గుణ, భాస్కర్,డేవిడ్,రమేష్ భాస్కర్, రాజేష్, కిరణ్, సోనా గౌడ్, కుమార్కిరణ్, రమేష్, రమేష్, రెబలి భాస్కర్ చంటి,హస్సన్, తదితరులు పాల్గొన్నారు.

### చలివేంద్రం ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్,మార్చి 23 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ నోమా బస్టాప్ దగ్గర స్వర్గీయ ముస్కె సరస్వతి యాదవ్ జ్ఞాపకార్థం దాతలు ముస్కె రాములు యాదవ్,కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని,నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని,బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్,

# సోలార్ ప్యానళ్ల ఏర్పాటుతో ఎన్నో ప్రయోజనాలు..






## కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మార్చి23 (సూర్యరేఖ)**విద్యుత్ ఉత్పత్తి కోసం సోలార్ ఫ్యానళ్ల ఏర్పాటుతో ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తితో వినియోగదా రులకు లాభదాయకంగా కూడా ఉంటుందన్నారు ఉప్పల్ డివిజన్ గణేష్ నగర్‌లోని అపురూప జగపతి హైట్స్‌లో ఏర్పాటు చేసిన చేసిన సోలార్ ఫ్యానళ్లను కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. స్వచ్ఛందంగా సోలార్ ఫ్యానళ్లను అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడాన్ని ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి అభినందించారు. సోలార్ ఫ్యానళ్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకారంతో ప్రోత్సా హాన్ని కూడా అందిస్తోందన్నారు. కార్యక్రమంలో అపురూప జగపతి హైట్స్ అధ్యక్షులు సుబ్బలక్ష్మి, భాస్కర్, సాయి,పవన్, శంకర్,ప్రవీణ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాలభైరవ ఆలయంలో ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు





## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,లు

**ఉప్పల్,మార్చి 23(సూర్యరేఖ)** ఉప్పల్ హెచ్ ఎండిఏ భగాయిత్ నందు శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి దేవాలయంలో హోమం, అభిషేకం, విశేష పూజా కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సయంబు కాలభైరవ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ దేవస్థానం అర్చకులు కన్నయ్య పంతులు, రామకృష్ణ పంతులు,కమిటీ సభ్యులు కంచ మీది శివ్వయ్య,కమ్మ లక్ష్మణ్, శామీర్పేట వినోద్ రెడ్డి,ఈగ సంతోష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెట్టా కిషోర్,నిరంజనచారి,గడ్డం పాపిరెడ్డి,గజ్జల సత్యరాజ్ గౌడ్,చుక్క కిరణ్,బోసాని పవన్ కుమార్,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం - ఒకే ఎన్నికపై విస్తృత ప్రచారం కల్పించాలి





నెన్నెల్ మండలంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం..

**బెల్లంపల్లి,మార్చి23 (సూర్యరేఖ)** ఒకే దేశం- ఒకే ఎన్నిక విధానం అమలులోకి వస్తే అనేక ప్రయోజనాలు ఉన్నాయని,తరచూ ఎన్నికలు జరగడం వల్ల సమయం వృథా అవుతుందని. ఇది అభివృద్ధికి విఘాతమని మంచిర్యాల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి రమేష్ అన్నారు. శనివారం బిజెపి పార్టీ ఒకే దేశం- ఒకే ఎలక్షన్ పై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంచిర్యాల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి రమేష్ హాజరై ప్రసంగించారు. ఒకే దేశం- ఒకే ఎన్నిక నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఒకే దేశం- ఒకే ఎన్నిక వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులకు సూచించారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల దేశంపై ఆర్థిక భారం తగ్గుతుందని,అనేక రకాల వ్యవస్థల సమయం, మిగిలిలపోతుంధన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నిక ఒకేసారి ఉండడం వలన ఓటు, ఓటర్ కి సమయం వృధా కాదని తెలిపారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలు పొందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో నెన్నెల్ మండల మాజీ అధ్యక్షులు శైలందర్ సింగ్,ఠాకూర్ మంచిర్యాల జిల్లా మెంబర్ కోట వంశీ,భూత అధ్యక్షులు కామెర మొగిలి,మెండ కిష్టయ్య,కాల్వ రాజన్న,దుర్గం శంకర్,లింగంపల్లి మహేష్,కోట సమ్మయ్య,నెన్నెల్ మండల బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాలుగోన్నారు.

## స్వాతంత్ర్య సమర వీరులకు నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్,మార్చి23 (సూర్యరేఖ)** భరతజాతికి స్వేచ్ఛా జీవితాన్ని ప్రసాదించడానికి 23 యేళ్ళ వయసులోనే వీరోచిత పోరాటాలు చేసి.. యువ హృదయాలపై చెరగని ముద్ర వేసిన స్వాతంత్ర్య సమర వీరులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్,లు ఉరికంబం ఎక్కి ప్రాణత్యాగం చేసిన షహీద్ దివస్ సందర్భంగా చిల్కానగర్ లో ఆ అమరవీరుల చరిత్రను గుర్తు చేసుకుంటూ,వారి స్మృతికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అమరవీరులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

## ఆశ వర్కర్ల అక్రమ అరెస్టులు పోలీస్ తరలింపు..



**నిజాంపేట,మార్చి23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం ఆశ వర్కర్లను నిజాంపేట పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలకు వెట్టి చాకిరి చేస్తూ చాలీచాలని జీతాలతో పోరాడుతున్నామన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశ వర్కర్లకు రూ. 26 వేల వేతనాన్ని చెల్లిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. రూ. 26వేల వేతనముతో పాటు ఈఎస్ఐ,పిఎఫ్, అలవెన్స్,బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించడంలేదని మా సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ కమీషనరేట్ కు బయలుదేరుతున్నామని, ఎప్పుడు లేని విధంగా ఒకరోజు ముందే గానే అరెస్టు చేయడం దారణమన్నారు. ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని,మా సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులను కూడా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు బండారి లక్ష్మి,గౌరీ,సంతోష, కొమ్మట బాలమణి,బండారి అనిత,పుష్ప, వంట కార్మికులుపద్మ,జయమ్మ, రాణమ్మ,స్వప్న, రజిత,తదితరులు పాల్గొన్నారు.

## 25 న తై బజార్ వేలంపాట..




**నిజాంపేట,మార్చి23(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఈనెల 25 మంగళవారం ఉదయం 10:30 మండల ప్రత్యేక అధికారి రమ్యశ్రీ అధ్యక్షతన 2025-2026 గాను తై బజార్ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి నర్సింలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తై బజార్ వేలంలో పాల్గొనే వారు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు లేకుండా ఉండాలన్నారు. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి రూ. 10 వేలు డిపాజిట్ చెల్లించిన వారే మాత్రమే వేలంపాటలో పాల్గొంటారన్నారు. ఈ తై బజార్ వేలం కు గ్రామ ప్రజలు సకాలంలో చేరుకొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ మల్లన్న ఆశీర్వాదం తీసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మార్చి 23 (సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీరామకాలనీలో గొరిగ బీరప్ప నివాసంలో శ్రీ మల్లన్న కళ్యాణంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ కురుమ సంఘం నాయకులతో కలిసి కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.

# విప్లవ సింహం భగత్ సింగ్ ఆశయ బాటలో నేటి యువత పయనించాలి



ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్, లు

**బెల్లంపల్లి,మార్చి 23 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లోని భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పార్టీ, ఎఐఎఫ్డిఎస్, ఎఐఎఫ్డివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా 94వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి, నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు,సుఖ్ దేవ్,లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించారన్నారు. చిరున వ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని సందేశమించిన గొప్ప నాయకులు అన్నారు.నినదించిన, ప్రబోధించిన వీర కిశోరం, విప్లవ సింహం, యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని,ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువత రాన్ని మేల్కోలిపిందని,చైతన్యాన్ని రగిలించిందని ,అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని తెలిపారు. ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని,ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని వివరించారు.కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని, అధికార మార్పు మాత్రమే జరిగిందని తెలిపారు. తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని,ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య,వైద్యం ఉద్యోగం, దున్నేవానికి భూమి,గిట్టుబాటు ధరలు,ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదని ఆరోపించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు,బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు,రైతులు,వ్యవసాయ కూలీలు, అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు పడుతున్నారని,బ్రతుకు బండి, లాగలేకపోతున్నారని,అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని, పిడికిలెత్తాలని పిలుపునిచ్చారు. ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై,రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్,ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్,సతీష్, పోషన్న, షేక్ మహ్మద్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన చిలుకానగర్ డివిజన్ నూతన అధ్యక్షుడు దత్తసాయి,నాయకులు



ఈటల ఆశీర్వాదం తీసుకున్న దత్త సాయి



**ఉప్పల్,మార్చి23(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ చిల్కానగర్ డివిజన్ శాఖకు నూతన అధ్యక్షులుగా దప్పు దత్తసాయి ఎన్నికైన సందర్భంగా ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,బిజెపి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి,లను మర్యాదపూర్వకంగా చిల్కానగర్ డివిజన్ నాయకులు కలిశారు. దత్తసాయి ఆధ్వర్యంలో బిజెపి చిల్కానగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు గోనె శ్రీకాంత్, సీనియర్ నాయకులు వీరారెడ్డి,గోనె అంజయ్య, కంచర్ల భరత్ రెడ్డి,లతో కలసి వందలాది నాయకులు, కార్యకర్తలతో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలసి వారి ఆశీస్సులు తీసుకుని ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ దత్తసాయిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సామాన్యుడికి సైతం గౌరవం దక్కేంది కేవలం బిజెపి పార్టీలో మాత్రమే అని,పార్టీ కోసం కష్టపడి పని చేసినవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని అన్నారు. నూతన అధ్యక్షుడి సారథ్యంలో డివిజన్ లోని ప్రజాసమస్యలపై పోరాడుతూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని, అందుకు నావంతు సపోర్ట్ ఉంటుందని, ఎల్లప్పుడూ అటు ప్రజలకు ఇటు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పైడిపాల సాయిలు, అడెపు అంజయ్య,రాయల సతీష్, తన్నీరు కొండల్ రావు, కావాలి నర్సింహ్మా, సీకూరి కృష్ణ ముదిరాజ్,కొట్టం ఉపేందర్ రెడ్డి, బి.రామరాజు, వెంకటేష్ యాదవ్, యం.మమత, ప్రభావతి, కవిత,సునీత,ఎక్కలదేవి నర్సింహ్మాలు, పోనబోయిన సుధాకర్,తెలంగాణ సంపత్, రాచకొండ శివకుమార్,పెరుమాళ్ శివ కుమార్, శ్రీనివాస్ చారి,రామకృష్ణ గౌడ్,కేశవులు, సుమన్ నాయక్, సామల కృష్ణ,నందు,తమ్మల సాయి, పాస్తం సురేష్,శేఖర్ అన్న,సబ్బని సత్యనారాయణ రేషం మనోజ్,నాంపల్లి అశోక్ ప్రజాపతి,నాయిని మనీష్,సంతోష్ బాబు, శ్రీకాంత్, వంశీ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్






**బెల్లంపల్లి,మార్చి23(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పాఠశాల నందు తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మంచిర్యాల ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు గడ్డం వినోద్ వెంకటస్వామి విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఈ రోజుల్లో చిన్నపిల్లలకి కంటి అద్దాలు అవసరమవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. విద్యార్థులు పోషకాహారం ప్రతిరోజు తీసుకోవాలని, పాలు గుడ్లు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల కళ్లద్దాలు జాగ్రత్త పడొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రిన్సిపల్, మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్



**నిజాంపేట,మార్చి23(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు చల్మేటి నరేందర్ తల్లి సత్తమ్మ, (90) శనివారం రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ మండల జెడ్పిటిసి మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పంజా విజయ్ కుమార్ అంత్యక్రియలో పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని కుటుంబానికి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు సిద్ధరాంరెడ్డి, జిపిస్వామి,గరుగుల సుధాకర్,జాల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేకే ఓసీపీని సందర్శించిన డైరెక్టర్ (పా)



**మందమర్రి,మార్చి 23(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపీని ఆదివారం ఏరియా జీఎం జి.దేవేందర్ తో కలిసి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ),(పిఎ డబ్లు), పా,వెంకటేశ్వర్లు సందర్శించారు.ఈ సందర్భంగా వారికి జిఎంజి దేవేందర్ మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్ట్ పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్షించి,సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు అందించారు.రాబోయే వార్షిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువు అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం.రఘు కుమార్,ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్, కేకేఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు ఏరియా ఇంజనీర్ వెంకటరమణ,ఏరియ రక్షణ అధికారి రవీందర్,అన్ని గనుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందంచే మేలుకొలుపు..




**నిజాంపేట,మార్చి22(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం రాత్రి ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందంచే మేలుకొలుపు కార్యక్రమం ద్వారా సైబర్ నేరాలపై జరుగుతున్న మోసాలను ప్రజలకు వివరించారు. గ్రామాలలో రోడ్డు భద్రతా నియమాలు,మూఢనమ్మకాలు,యువత మత్తుపదార్థాలు,సెల్ ఫోన్ ఆన్ లైన్ మోసాలపై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలను మేలు కొలుపు కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నరహరి,బన్సీలాల్, కళాబృందం సభ్యులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం.



**శివంపేట,మార్చి 23 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని చండి గ్రామములో ఇటీవల మరణించిన బనూరి చంద్ర గౌడ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పరామర్శించారు.అనంతరం ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారా గౌడ్,గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి,సతీష్,బలవంత రెడ్డి,భూపాల్ రెడ్డి,కర్ణాకర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో జింక మృతి





**పరిగి,మార్చి23(సూర్యరేఖ)** ప్రతినిధి వేమన్న వికారాబాద్ జిల్లాలో వీధి కుక్కల దాడిలో జింక మృతి చెందిన ఘటన దోమ మండల పరిధిలో పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బీట్ ఆఫీసర్ భీమ్లా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 7 నుండి 8 గంటల సమయంలో పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో చెరువులో జింక నీరు తాగడానికి చెరువుకు వచ్చి నీరు త్రాగుతున్న సందర్భంలో వెనకాల నుండి మూకుమ్మడిగా ఇచ్చినటువంటి వీధి కుక్కలు జింకను గాయపరచ డంతో పక్కనే ఉన్న గ్రామస్తులు 20 నుండి 25 వున్న వీధి కుక్కలను చెల్ల చెదురు చేసి తరిమివేశారు.అనంతరం గ్రామస్తులు బీట్ ఆఫీసర్ భీమ్లా నాయక్ సమాచారం ఇవ్వడంతో వెంబడే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన జింకని దోమ పశు వైద్యశాలకు తరలించారు. అప్పటికే జింక మృతి చెందిందని డాక్టర్ తెలపడంతో అనంతరం తిమ్మాయపల్లి నర్సరీలో జెసిపితో గుంత తీసి జింకని పూడ్చడం జరిగిందని తెలిపారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా





**శివంపేట,మార్చి23 (సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామంలో దాసరి మొగులయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం తన సొంత నిధుల నుండి ఆ కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.అదే గ్రామానికి చెందిన ముంద్రాతి రామమ్మ అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకున్న తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మరో రూ.5వేలు ఆర్థిక సాయం ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,గ్రామ బీఆర్ఎస్ మాజీ ప్రెసిడెంట్ బబ్బూరి వెంకటేష్,చింత మధు,సంద్ర సుదర్శన్,గుర్రాల గణేష్,పెద్దపులి శంకర్,బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.



**బెల్లంపల్లి,మార్చి 23 (సూర్యరేఖ)** టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్షయ వ్యాధి అవగాహనకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...బాదితుల్లో క్షయ లక్షణాలు నిర్ధారణ అయిన వెంటనే చికిత్సను ప్రారంభించాలని వైద్య సిబ్బందికి తెలిపారు.క్షయ వ్యాధి పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బెల్లంపల్లి నియోజకవర్గంను క్షయరహిత నియోజకవర్గంగా చేసేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టిఇపి సిబ్బంది,స్టాఫ్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శ్రీపెల్లీ శషికాంత్, హెల్త్ విజిటర్ గంగాబోయిన వెంకటేష్,ల్యాబ్ టెక్నీషియన్ దేశమని చెన్న కేశవులు,బెల్లంపల్లి టిబి యూనిట్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా రోడ్డు మాకే దక్కాలి

కేసీఆర్ కాలనీవాసుల నిరసన సంతకాల సేకరణ..



**రామయంపేట,మార్చి 23 (సూర్యరేఖ)** మా కెసిఆర్ కాలనీకి మంజూరైన బీటీ రోడ్డు మాకే దక్కాలని ఎవరు అడ్డం వచ్చినా ఊరుకునేది లేదని కేసీఆర్ కాలనీవాసులు కమాన్ వద్ద నిరసన సంతకాల సేకరణ చేపట్టారు.ఆదివారం కాలనీకి చెందిన సంఘ సభ్యులు అందరూ దాదాపు 200 మంది కాలనీవాసులతో సంతకాల సేకరణ చేపట్టారు అనంతరం కెసిఆర్ కాలనీకి వచ్చే బీటీ రోడ్డు పనులను అడ్డుకున్న మూడవ వార్డు వద్దకు చేరుకున్నారు.మాకు డ్రైనేజీలు కట్టే వరకు మేము రోడ్డు నిర్మాణం చేపట్టేది లేదని,అనడంతో కాలనీవాసులకు మూడో వార్డు ప్రజలకు తీవ్ర వాగ్వాదం జరిగింది.మేము ఎమ్మెల్యేతో ఈ రోడ్డును మంజూరు చేసుకున్నామని ఈ రోడ్డును ఎలాగైనా మా కాలనీకి తీసుకెళ్తామని కెసిఆర్ కాలనీవాసులు మొండి పట్టు పట్టారు.దీంతో విషయం తెలుసుకున్న రామాయంపేట ఎస్సై బాలరాజు,పీసీసీ కార్యదర్శి సుప్రభాత రావ్,మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి,అల్లాడి వెంకటేష్,లు అక్కడ చేరుకుని ఇరువురిని సముదాయించి ఇక్కడ డ్రైనేజీకి కూడా నిధులను మంజూరు చేస్తానని సుప్రభాతం తెలిపారు.దీంతో ఇరువురి వాగ్వాదం సద్దుమణిగింది.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొడ్ల నారాయణ ముదిరాజ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..



**అందోల్,మార్చి 23 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం రేగోడ్ మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన దొడ్ల నారాయణ కుటుంబం ఈనెల 20 వ తేదీ వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది.దీంతో మణెమ్మ అక్కడి అక్కడే చనిపోవటం జరిగింది.ఈ ప్రమాదంలో మణెమ్మ మృతి చెందడంతో చౌదర్పల్లి గ్రామంలో విషాదశాయలుఅలుముకున్నాయి.గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు.అందరితో కలుపుగోలుగా వుంటూ పదిమందికి అన్నపెట్టిన గొప్ప వ్యక్తిని కోల్పోవటంతో వేల సంఖ్యలో ప్రజలు,బంధువులు ఆమె అంత్యక్రియలకు హాజరయ్యారు.ఒక నిరుపేద కుటుంబంకు పెద్దదిక్కుగా ఉన్న దొడ్ల మణెమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపుకు కృషిచేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నారాయణ కుటుంబాన్ని మంత్రి వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్నివిధాలుగా ఆదుకోవాలని చౌదరిపల్లి గ్రామ ప్రజలు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిని వేడుకోవడం జరిగింది.

## రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షున్ని సన్మానించిన అడికె రాజు





**రాజేంద్రనగర్,మార్చి23** రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షునిగా పంతంగి రాజభూపాల్ గౌడ్ నియమితులు కావడం సంతోషంగా ఉందని బీజేపీ సీనియర్ నాయకులు అడికె రాజు అన్నారు. పంతంగి రాజభూపాల్ గౌడ్ నియమితులు కావడంతో అడికె రాజు,మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుండి పెద్ద ఎత్తున బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు రాజగోపాల్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపికి రంగారెడ్డి జిల్లాలో మంచి భవిష్యత్తు ఉందని రాజగోపాల్ గౌడ్ అన్నారు.సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకొని పార్టీని జిల్లాలో ముందుకు తీసుకెళ్తానని వారన్నారు.ఈ కార్యక్రమంలో మైలార్దేవ్ పల్లి డివిజన్ నుండి పెద్ద ఎత్తున అడికే రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అడికే మహేందర్,వెంకటరమణ గుప్తా,గూడూరి అంజి భాష్కర్, మహేశ్, జయరాం, అంకిత్, చింటూ రెడ్డి,ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఓపీప ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మణికొండ,మార్చి23** తెలంగాణ రాష్ట్ర ఏవీఓపీప ఆర్యవైశ్య ఆఫీసర్ ప్రొఫెషనల్ అండ్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిజాంపేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని మణికొండ ఏవీఓపీప మహిళ విభాగం ఆధ్వర్యంలో 30 మంది బృందంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, మహిళా విభాగం అధ్యక్షురాలు స్రవంతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళలను ప్రోత్సహిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మహిళలంతా ఉత్సాహంగా తంబోలా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఎన్ఐఆర్డీపీఆర్ సమస్యలను పరిష్కరించాలి

కేంద్రమంత్రిని కోరిన బొక్క నర్సింహ్మారెడ్డి, జీ.బాబురావులు



**రాజేంద్రనగర్,మార్చి23** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఎన్ఐఆర్డీపీఆర్ సమస్యలను పరిష్కరించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావులు కోరారు.ఈ మేరకు వారు కేంద్ర మంత్రిని కలిసి సమస్యలను వివరించారు.కేంద్రమంత్రి ప్రొఫెసర్స్ చెప్పిన సమస్యలను సావధానంగా విని సమస్యల పరిష్కారానికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని సంబంధిత మినిస్ట్రీతో మాట్లాడి అసలు ఎన్ ఐ ఆర్ డిపీఆర్ లో గందరగోళానికి కారణం ఏమిటో కనుక్కుంటానని అన్నారు. ఒకసారి ఆఫీస్ కి వచ్చి సమీక్ష సమావేశం త్వరలో పెట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కథ్రెసన్,డాక్టర్ శక్తివేల్,డాక్టర్ రాజేష్ సిన్హా,డాక్టర్ శ్రీనివాస్ సజ్జ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులకు మోక్షం ఎప్పుడో..!



**అందోల్,మార్చి 23 (సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలంలో 464 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు రావాల్సి ఉంది. లబ్ధిదారులు దరఖాస్తు పెట్టుకొని సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా చెక్కులు రావటం లేదు.డాటా చెక్ చేస్తే లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు జమ కావడం జరిగింది కానీ,చెక్కులు ఎప్పుడు తెస్తారో..ఎప్పుడు ఇస్తారో తెలియని అయోమయంలో ప్రజలు వేయి కనులతో వేచి చూస్తున్నారు. కావున వెంటనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా వెంటనే చొరవ తీసుకొని లబ్ధిదారులకు చెక్కులు వచ్చేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని రాయికోడ్ మండల ప్రజలు కోరుతున్నారు.

# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్

**తుర్కయంజాల్,మార్చి 23(సూర్యరేఖ)** ఏఐఎస్ఎఫ్ -ఏఐవైఎఫ్ తుర్కయంజల్ మున్సిపాలిటీ సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్,రాజ్ గురు,సుకుదేవ్ ల 94వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ నాయకులు ఓరుగంటి యాదయ్య,దర్శన్,పట్నం రమేష్ కురుమ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ. భగత్ సింగ్ జీవితం భారతదేశ యువతకు స్ఫూర్తిదాయకమని,అటు వంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాధ్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు.భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని,భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు.ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా,నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే,దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు.దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్




స్వాతంత్ర్య అనంతరం కుల,మతాలకు అతీతంగా ధనిక,పేద తారతమ్యాలు లేని,అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నారన్నారు. మతోన్మాద ముక్త భారతం సాదించడానికి భగత్ ఆలోచనలు,ఆయన చూపిన కార్యాచరణ,మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.ఇనుప కండరాలు,ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రభోదించి సూక్తిగా నిలిచి "ఆత్మ విశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో,యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ ఏఐవైఎఫ్ యవజనుల గుండెల్లో నిలిచిందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం,అశ్లీల సాహిత్యం,అశ్లీల సినిమాల నిషేధం కోసం,దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా,దేశ ఐక్యత, సమైక్యత కోసం ఏఐవైఎఫ్ కృషిచేస్తున్నదన్నారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్శన్,బిఎస్ పి పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ,ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీకాంత్,గండికోట శివ, వివేక్, రెడ్డినాయక్,పిల్లి కృష్ణ, బ్రహ్మయ్య, హనుమంతు, కోట్య నాయక్, నాగేశ్వర్,సురేష్,నాని తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాం





**కేంద్ర ప్రభుత్వ,ప్రజాస్వామ్య,రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఎండగడుదాం..**

**జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం పీసీసీ చీఫ్? మహేశ్ కుమార్ గౌడ్**

**రాజేంద్రనగర్,మార్చి23** జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రతి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాద్ర చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లిలోని కాటేదాన్ గ్రాండ్ గార్డెన్ లో రంగారెడ్డి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం జిల్లా డిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర ఫైనాన్స్, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సీడబ్ల్యూసీ శాశ్వత సభ్యులు వంశీచంద్ రెడ్డి, శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మల్ రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు జరుపుకోవాల్సిన ఈ శుభ తరుణంలో నియంతృత్వ బీజేపీ పాలనలో మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను,రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు.అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారని దన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు.జైబాపు,జై భీమ్,జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు.రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు.బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా బీజేపీ,బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని గడపగడపకు చేరవేసి,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు. సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని మండలలో వెంటనే సమావేశాలు నిర్వహించి,సంవివాదన్? కార్యచరణను రూపొందించుకోవాలన్నారు. నియమించిన కోఆర్డినేటర్లు ఆయా మండలలో పర్యటించి పాదయాత్రలు చేయాలన్నారు.ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు గాంధీజీ, అంబేద్కర్? విగ్రహాలకు నివాళ్లర్పించి ప్రారంభించాలని సూచించారు. టిపిసిసి నుంచి కార్యక్రమానికి కావాల్సిన కిట్టును మండలానికి ఒకటి అందిస్తామని తెలిపారు.జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సిడబ్ల్యుసి శాశ్వత సభ్యులు వంశీచంద్ రెడ్డి అన్నారు.గ్రామ గ్రామాన నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ప్రతి మండల అధ్యక్షులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో విఫలమైన నాయకులకు ఉద్వాసన తప్పదని హెచ్చరించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాల్సిన నాయకులకు ఈ కార్యక్రమం ప్రచారం లాంటిదని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మెన్ తీగల అనిత రెడ్డి,రామ్మోహన్ గౌడ్, దేపాభాస్కర్ రెడ్డి, సానెం శ్రీనివాస్ గౌడ్, వేణుగౌడ్,క్యాతం అశోక్ యాదవ్,కోట వేణుగౌడ్, తలారి మల్లేష్, సరికొండ వెంకటేష్, అబ్దేశి సదాలక్ష్మి,సూర్ రెడ్డి సాయిరెడ్డి, రాచమళ్ళ సిద్దేశ్వర్,కొండకళ్ల నాగేందర్ రెడ్డి, ఖాలేద్, ధనంజయ్,ఓం ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రావుల జగన్




**రాజేంద్రనగర్,మార్చి 23** భారతీయ జనతా పార్టీ నాయకులు,బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి,ప్రశ్నించే గొంతుక,మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని అత్తాపూర్ డివిజన్ నాయకులు రావుల జగన్ అన్నారు. ఆదివారం రఘునందన్ రావు జయంతిని పురస్కరించుకొని రఘునందన్ కుటుంబ సభ్యులతో మోదీ దిగిన చిత్రపటాన్ని బహూకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రఘునందన్ రావు నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఆడెం మనోహర్ ను సత్కరించిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ




**మణికొండ,మార్చి 23** జర్మనీ అక్రీడేషన్ కలిగి ఉన్న దక్షిణ భారత దేశంలోని పాండిచ్చేరిలో పేరుగాంచిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ 2025 వారి ఆధ్వర్యంలో డాక్టర్ కిమ్ అధ్యక్షతన జరిగిన సెమినార్ లో మణికొండ నివాసి అక్యూపంచేర్ ద్వారా విశిష్ట సేవలను అందిస్తున్న ఆడెం మనోహర్ ను ఘనంగా సత్కరించారు.దీంతో సర్వీస్ సర్టిఫికెట్ తో పాటు ఫిష్ మెడిసిన్ డాక్టర్ గా సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ గోపి కన్నన్,చీఫ్ జడ్జి ప్రభు రాజేంద్రన్,డాక్టర్ గణేశన్,డాక్టర్ జార్జ్ ఫ్రియాండ్ పీటర్,డాక్టర్ అంబికా నజారెత్,డాక్టర్ చెల్లదురాయి, డాక్టర్ లక్ష్మీకాంతన్,డాక్టర్ కధిర్వేల్,డాక్టర్ సురేష్ బాబు,డాక్టర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాసబ్ చెరువు పరిరక్షణ సమితి



**తుర్కయంజాల్,మార్చి23(సూర్యరేఖ)** మాసబ్ చెరువు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బచ్చి గళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి నివాసంలో మాసబ్ చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.మాసబ్ చెరువులో అక్రమంగా వేసిన రోడ్,పోసిన మట్టిని హైడ్రా అధికారులు స్పందించి మట్టిని ఐడ్రా తీసేయడంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శాసన సభలో ప్రస్థావించినందుకే హైడ్రా అధికారులు స్పందించి పనులు ప్రారంభించారు. ఆక్రమంగా కబ్జా అయినా ప్రాంతాన్ని గుర్తించి సాగర్ హైవే ప్రక్కన ఉన్నసర్వే నంబర్ 205 లో పోసిన మట్టిని అలాగే గత రెండు సంవత్సరాల నుండి పోసిన వినాయక వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఎమ్మెల్యేని కోరడమైనది. అలాగే మస్కతికి ఎదురుగ ఏర్పడ్డ తాజ్ హెూటల్ బఫ్ఫర్ జోన్ లో ఉందని,దానికి ఎలా పర్మిషన్ ఇచ్చారని,దాని పైన కూడా పూర్తి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.దానికి స్పందించిన ఎమ్మెల్యే స్థానిక కమీషనర్ అమరందరెడ్డికి ఫోన్ చేసి వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.చెరువు కబ్జా విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని,అందులో కాంగ్రెస్ వారి ప్రమేయం ఉన్న ఊరుకునేది లేదని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు కొంతం యాదిరెడ్డి,ధనరాజ్ గౌడ్,గుత్త మహేందర్ రెడ్డి,బొక్క వంశీధర్ రెడ్డి,ఆశీర్వాదం, భాస్కర్, శ్యామల,జంగయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# కవితల పోటీల్లో ఆత్మీయ సత్కారాన్ని అందుకున్న కాపురపు రవికుమార్



**మందమర్రి, మార్చి23(సూర్యరేఖ)** శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సాహిత్యం మీద నిర్వహించిన జాతీయ సదస్సులో పోన్నారం గ్రామానికి చెందిన కాపురపు రవికుమార్ కవితల పోటీలో పాల్గొని తనదైన శైలిలో రంజింపజేసి ప్రథమ స్థానం, నగదు బహుమతితో పాటు ఆత్మీయ సత్కారాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ కవితా దినోత్సవం, ఉగాది పండగ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రముఖ చారిత్రక ఆధ్యాత్మిక క్షేత్రమైన రాజమహేంద్రవరంలో ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ,తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్,భీమన్న సాహితీ నిధి ట్రస్ట్,శ్రీశ్రీ కళా వేదిక సంయుక్తంగా డా" బోయి భీమన్న జీవితం- సాహిత్యం మీద జాతీయ సదస్సులో కవితల పోటీ నిర్వహించారు. "ఉగాది- నగదు బహుమతుల కవితల పోటీ"లో 500కు పైగా కవులు పోటీలో పాల్గొనగా అందులో మంచిర్యాల జిల్లా,మందమర్రి మండలం,పోన్నారం గ్రామానికి చెందిన కాపురపు రవికుమార్ పాల్గొని (విరాగి) ప్రథమ స్థానం సాధించారు.పద్మభూషణ్ డా" బోయి భీమన్న సతీమణి,డా" బోయి హైమావతి,శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ డా"కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా కాపురపు రవికుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించి నగదు బహుమతిని,ఆత్మీయ సత్కారాన్ని అందించారు. అంతరించిపోతున్న భాషలు వాటి యాసలు అందులోని వైవిధ్యాన్ని గుర్తించి కవిత రూపంలో ఆ యాస భాషలకు పునర్ వైభవం కల్పించడంలో తన పాత్ర పోషించి ఈ పోటీలో గెలుపొందడం పట్ల తన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నీటిని పొదుపుగా వాడుకోవాలి






రాజేంద్రనగర్ జలమండలి జనరల్ మేనేజర్ సాయిలక్ష్మీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహర్ అలీ

**రాజేంద్రనగర్,మార్చి 23** నీటిని పొదుపుగా వాడుకోవాలని రాజేంద్రనగర్ జలమండలి జనరల్ మేనేజర్ సాయిలక్ష్మీ అన్నారు. పుష్పగిరి రూరల్ డెవలప్మెంట్ సోసైటీ ఆధ్వర్యంలో ప్రపంచనీటి దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ లోని అపార్ట్మెంట్లు,కాలనీల ప్రజలకు నీటి పొదుపుపై ఆదివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలక్ష్మి మాట్లాడుతూ...నీటిని వృదా చేయవద్దన్నారు. జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహర్ అలీ మాట్లాడుతూ...నగర ప్రజలకు త్రాగునీటిని చాలా దూరం నుంచి తీసుకువచ్చి తక్కువ ధరకే పంపిణీ చేస్తున్నామని, అయితే త్రాగునీటిని కేవలం త్రాగునీటి కోసమే వాడుకోవాలన్నారు.వాహనాలను కడుగటం, బయట కడుగడం లాంటి వాటి కోసి రక్షిత మంచినీటిని వాడకూడదన్నారు.ప్రతి అపార్ట్మెంట్ ముందు,ఇంటి ముందు ఇంకుడు గుం తలను ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలను పెంపొందించేందుకు కారకులైన వారమవుతామ న్నారు.అత్తాపూర్ తీర పోర్సేసన్ అపార్ట్మెంట్లో ప్రజలకు నీటి పొదువుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సాజద్ అలీ,పుష్పగిరి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బి.పుష్పలీల, యాదగిరి, హరిప్రియ అపార్ట్మెంట్ వాసులు రాంసుబా-రెడ్డి,సరిత కుందు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా క్యాంపుకు వచ్చిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు






**రామాయంపేట,మార్చి23(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని ఆరో వార్డు ఆర్యవైశ్య భవన్ లో ప్రముఖ సంఘ సేవకుడు పుట్టి సందీప్ ఆరోగ్యమే మహాభాగ్యం అనే స్ఫూర్తితో ఆయన తల్లి పుట్టి బాలమణి జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.శ్రీశ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్స్ హైదరాబాద్ సౌజన్యంతో రామాయంపేట పట్టణంలో నిరుపేద ప్రజలకు బిపి,షుగర్ పరీక్షలు 170 మందికి కంటి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.అదేవిధంగా మిగతా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 360 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.అలాగే 64 మందికి ఈసీజీ పరీక్షలు కూడా చేశారు.ఈ వైద్య శిభిరానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం అయన హాజరై వైద్య శిబిరంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాయంపేట పట్టణంలో ప్రముఖ సంఘ సేవకుడు పుట్టి సందీప్ ఆయన తల్లి పుట్టి బాలమణి జ్ఞాపకార్థంగా నిరుపేద ప్రజలకు ఉచిత మెగావైద్య శిబిరాన్ని నిర్వహించి వారికి ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం కంటి పరీక్షలు చేసి కళ్ళజోళు ్ళ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ చిన్న వయస్సులోనే నిరుపేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆప్యాయంగా వారికి సేవ చేయడం చాలా అభినందనీయమని సందీప్ ను కొనియాడారు.రాబోయే రోజుల్లో ఇంకా నిరుపేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్,సరాపు యాదగిరి,గజవాడ నాగరాజు, చింతల యాదగిరి,దేమే యాదగిరి,హెూలిస్టిక్ ఆసుపత్రి డాక్టర్లు ఆకుల విక్రమ్,బిజ్జి గోవింద్, గోపి కృష్ణారెడ్డి,ఎల్క సురేష్,కోలా విజయ వి.సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి,మార్చి23(సూర్యరేఖ)** 13వ వార్డు కాల్టెక్స్ ఏరియాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖాజామొయినుద్దీన్ అనారోగ్యం కారణంగా హాస్పిటల్లో చేరి నా వారి ట్రీట్మెంట్ కొరకై రూ.60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే గడ్డం వినోద్ చేతుల మీదుగా టిపిసిసి స్టేట్ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ..13వ వార్డు సభ్యునికి ఎమ్మెల్యే చెక్కు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా చెప్పు అందుకున్న వ్యక్తి ఎమ్మెల్యేకు అలాగే 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ ఉచ్చులో చిక్కి 2.12 లక్షలు పోగొట్టుకున్న యువకుడు




**మందమర్రి,మార్చి23(సూర్యరేఖ)** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న మందమరి పట్టణానికి చెందిన యువకుడు రూ.2.12 లక్షలు పోగొట్టుకున్నాడు.సులభంగా డబ్బు సంపాదించండి కూర్చున్న చోట నుండి కదలాల్సిన పని కూడా లేదు,అలుపెరగకుండా ఆయాసం లేకుండా పని చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం రండి..చేరండి.. అంటూ అమాయక యువకుడిని ఆకర్షించి గుళ్ళ చేశారు.సైబర్ నేరగాళ్లు టేలిగ్రాంలో రెస్టురెంట్స్ కి రివ్యూ ఇస్తూ డబ్బులు సంపాదించ వచ్చని ఇటీవల మందమర్రి పట్టణానికి చెందిన ఒక యువకుడికి(22) టేలిగ్రాంలో ఓ మెసేజ్ వచ్చింది.సదరు యువకుడు దానికి ఒప్పుకొనగా సైబర్ నేరగాళ్లు అతడ్ని దాదాపు 3000 మంది ఉన్న టేలిగ్రాం గ్రూపులో కలిపారు.ముందుగా కొన్ని డబ్బులు ఇచ్చి ఆశ చూపారు. తర్వాత ఎక్కువ డబ్బులు సంపాదించడానికి పెట్టుబడి పెట్టమన్నారు. అధిక డబ్బులకు ఆశ పడిన వ్యక్తి 2.12 లక్షలు పెట్టుబడి పెట్టాడు. తర్వాత తన డబ్బులను తన అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేసేందుకు ప్రయత్నించగా విత్ డ్రా అవ్వలేదు.చరవాణిలో సైబర్ నేరగాళ్లను కాంటాక్ట్ చేసినా ఫలితం లేకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధిత యువకుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సూర్య తెలుగు దినపత్రిక
సోమవారం 24 మార్చి 2025

# మెదక్ నుండి రామాయంపేటకు సైకిల్ పై కలెక్టర్









**బస్టాండ్ పరిస్థితిని పరిశీలించిన రాహుల్ రాజ్**
**సతీమణితో సైకిల్ పై కలిసి వచ్చిన కలెక్టర్**
**రామాయంపేట బస్టాండ్ పరిస్థితుల్లో మార్పు రావాలి**
**మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి పరిస్థితులు చక్కబెడతా**

**రామాయంపేట,మార్చి23(సూర్యరేఖ)** హఠాత్తుగా రామాయంపేట బస్టాండ్ లో ఉదయం ఏడు గంటలకి జిల్లా అధికారి ప్రత్యక్షం కావడంతో ప్రజలు అధికారులు విస్తుపోయారు.తీరా చూస్తే మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణం నుంచి రామాయంపేట వరకు ఆయన సతీమణితో సైకిల్ పై వచ్చి బస్టాండ్ పరిస్థితులను పరిశీలించారు. ఆయన కార్యదీక్షకు ప్రజలు ఆశ్చర్యపోయారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలెక్టర్ బస్టాండ్ పరిస్థితి మార్చాలని,ఆకస్మాత్తుగా తెలుసుకోవాలని రావడం జరిగిందన్నారు. ఇప్పటివరకు అంతంత మాత్రంగా ఉన్న బస్టాండ్ పరిస్థితిని మార్చడానికి పూర్తిగా పనిచేస్తామని అన్నారు.మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి సరి చేస్తానన్నారు.70 శాతం మహిళలు బస్సుల్లో వస్తున్నారని,వారికి కావలసిన అవసరాలను కూడా సమకూర్చాలని ఆయన అన్నారు.వేసవి నీటి అవసరాల గురించి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రామాయంపేట పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా బస్సులు హైదరాబాద్ నుంచి ఆగడం లేదని వాటి గురించి కామారెడ్డి డిఎంతో మాట్లాడి పూర్తిగా బస్సులు నిలిపేటట్టు చేస్తానని ఆయన అన్నారు.కార్యక్రమం అనంతరం బస్సులో తిరిగి సాధారణంగా వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ సిబ్బంది బస్ డిపో మేనేజర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సభ్యులకు అవార్డుల ప్రధానం



**కామారెడ్డి,మార్చి23(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా రోటరీ క్లబ్ సభ్యులకు అవార్డుల ప్రధానం చేశారు.ఆదివారం హైదరాబాద్లో నిర్వహించిన రోటరీ కాన్ఫరెన్స్ అలాయి. బలాయి. కార్యక్రమంలో కామారెడ్డి రోటరీ క్లబ్ సభ్యులైన బాలరాజు,ధనుంజయ్,పబ్బ జగన్నాథం, కాశీనాథం,సుభాష్,చందు అవార్డులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ ఎలెక్ట్ అసిస్టెంట్ గవర్నర్ ఆర్కే డిగ్రీ కాలేజీ సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి,అధ్యక్షులు రాజనర్సింహారెడ్డి, కృష్ణ,హరి,శంకర్,శ్రీశైలంతో పాటు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పాక్‌తో నాలుగో టీ20..
## ఫిన్ అలెన్ ఊచకోత..
## న్యూజిలాండ్ భారీ స్కోర్

మౌంట్ మాంగనూయ్ వేదికగా పాకిస్తాన్‌తో ఇవాళ (మార్చి 23) జరుగుతున్న నాలుగో టీ20లో న్యూజిలాండ్ భారీ స్కోర్ చేసింది. ఫిన్ అలెన్, టిమ్ సీఫర్ట్, బ్రేస్‌వెల్ మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. టాస్ ఓడి పాక్ ఆహ్వానం మేరకు బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఓపెనర్లు టిమ్ సీఫర్ట్, ఫిన్ అలెన్ సుడిగాలి ప్రారంభాన్ని అందించారు. వీరిద్దరి ధాటికి న్యూజిలాండ్ తొలి నాలుగు ఓవర్లలో 54 పరుగులు చేసింది. 22 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 44 పరుగులు చేసిన అనంతరం సీఫర్ట్ హరీస్ రౌఫ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఖుష్దిల్ షా అద్భుతమైన క్యాచ్ పట్టి సీఫర్ట్‌ను పెవిలియన్‌కు పంపాడు. అప్పటివరకు నివురుగప్పిన నిప్పులా ఉండిన అలెన్.. సీఫర్ట్ ఔట్ కాగానే జూలు విదిల్చాడు. హరీస్ రౌఫ్ మినహా ప్రతి పాక్ బౌలర్‌ను ఎడాపెడా వాయించాడు. షాదాబ్ ఖాన్ వేసిన ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో అలెన్ విధ్వంసం తారా స్థాయికి చేరింది. ఈ ఓవర్‌లో అతను వరుసగా 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాది మొత్తంగా 23 పరుగులు పిండుకున్నాడు. ఈ క్రమంలో అలెన్ కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. న్యూజిలాండ్ తరఫున టీ20ల్లో ఇది ఎనిమిదో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ. అలెన్ (20 బంతుల్లో 50బీ 6 ఫోర్లు, 3 సిక్సర్లు) ఔటయ్యాక న్యూజిలాండ్ స్కోర్ ఒ?క్కసారిగా మందగించింది. 11 నుంచి 16వ ఓవర్ వరకు పాక్ బౌలర్లు అద్భుతంగా బౌల్ చేశారు. 10వ ఓవర్ తర్వాత 134 పరుగులున్న న్యూజిలాండ్ స్కోర్ 16 ఓవర్ల తర్వాత 166 పరుగులుగా మాత్రమే ఉంది. ఈ 6 ఓవర్లలో న్యూజిలాండ్ 3 వికెట్లు కోల్పోయి కేవలం 32 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# మత సమరస్యానికి ప్రతికగా ఇఫ్తార్ విందు

**బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మాదాడి పూర్ణచంద్రావు**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,మార్చి 23 (సూర్యరేఖ)** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మాదాడి పూర్ణచంద్రావు పేర్కొన్నారు.జన్నారం మండల కేంద్రంలోని మదీన మస్జీద్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మాదాడి పూర్ణచంద్రావు తన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ పార్టీ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మా దాడి సరోజ రవీందర్రావు పాల్గొని ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాదాడి పూర్ణచంద్రావు మాట్లాడుతూ...హిందూ ముస్లింల మధ్య సోదర




భావం పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఎంతగానో దోహద పడతాయన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు.అల్లా దయవల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. జన్నారం ప్రాంతం మత సామరస్యతకు ప్రతీకగా నిలిచిందన్నారు.

# కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భువనగిరి,మార్చి23 (సూర్యరేఖ)** విద్యార్థి దశ నుండి పుష్కర కాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావిలలో,సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో స్థిరపడటం సంతోషంగా ఉందని కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఆదివారం కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ సమీపంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. 2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియ న్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆత్మీయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..ఫౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుంచి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు.కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో,దేశ, విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి,పాండురంగం,అశోక్ దేవేందర్,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న లారీ






**చేగుంట,మార్చి23(సూర్యరేఖ)** చేగుంట మండలం మక్కారాజ్ పెట్ పెద్దమ్మ గుడి వద్ద ఆటో ను ఢీకొన్న లారీ,గజ్వేల్ నుండి చేగుంటకు వస్తున్న లారీ,చేగుంట నుండి మక్కారాజ్ పెట్ కు వెళ్తున్న ఆటోను మూల మలుపు దగ్గర ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది.ఆటోలో ప్రయాణిస్తున్న మదాని చందుకు తీవ్ర గాయాలయ్యాయి.అతన్ని అంబులెన్స్ లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**పాక జ్ఞానేశ్వరి**




**కామారెడ్డి,మార్చి23(సూర్యరేఖ)** దేశంలోని మహిళలందరికీ 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి అన్నారు.ఆదివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతా రావు అధ్యక్షతన హైదరాబాద్ లో రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీస్ ను ముట్టడించారు.అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33% రిజర్వేషన్ల బిల్లు పాస్ చేసిన ఇప్పటివరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమని పాక జ్ఞానేశ్వరి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తక్షణమే అన్ని రంగాల్లో అమలు చేయాలని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని ఆమె తెలిపారు.

## చికెన్,ఇతర మాంసం వ్యర్థాలకు వేలం పాటలో పాల్గొను వారు ఈనెల 28న రుసుము చెల్లించాలి

**29న మాంసం వ్యర్థాలకు వేలంపాట**
**కమిషనర్ అమరేందర్ రెడ్డి**



**తుర్కయంజాల్,మార్చి23(సూర్య రేఖ)** తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని అన్ని చికెన్,ఇతర మాంస వ్యర్థాల సేకరణకు ఈ నెల 28న వేలం పాటలో పాల్గొను వారు రూ.20 వేల డిడిని కమిషనర్ తుర్కయంజాల్ పురపాలక సంఘం పేరిట చెల్లించి సంబంధిత పత్రాలను సమర్పించాలని కోరారు.ఈ నెల 29న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్టు కమిషనర్ అమరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.కనీస నిర్ణయాక విలువ రూ.5 లక్షలు ఉన్నట్లు నిబంధనలకు లోబడి వ్యర్థాలను స్వీకరించి ప్రాసెసింగ్ పరిశ్రమలకు తరలించాలన్నారు.లేనియెడల వేలం రద్దు చేపడుతుందన్నారు.వేలం పాటలో పాల్గొను వారు తుర్కయంజాల్ కార్యాలయన్ని సంప్రదించాలన్నారు.ఇతర వివరాలకు 9966995842, 9014491650 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి,పారిశుధ్య ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,పర్యావరణ ఇంజనీర్ హరీష్,జవాన్లు పాల్గొన్నారు.



# మెరూన్ డ్రెస్సులో మెరిసిపోతున్న జాన్వీ కపూర్

# శివబాలాజీ, మధుమిత క్రేజీ కాంబో..

## గోదారికే సోగ్గాన్నే సాంగ్


టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న సెలబ్రిటీ కపుల్స్‌లో ముందు వరుసలో ఉంటారు శివ బాలాజీ-మధుమిత. ఈ రియల్ లైఫ్ కపుల్ కాంబో క్రేజీ పాటతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. గోదారికే సోగ్గాన్నే అనే జానపద గీతంలో నటించడం విశేషం. సోషల్ మీడియాలోని ఇన్‌ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్‌ను మొదలుపెట్టారని చెప్పింది మధుమిత. గోదారి యాసలో సాగే ఈ మ్యూజికల్ ఆల్బమ్ 8 నిమిషాల కంటెంట్‌తో ఉంటుంది. మేమిద్దరం సింగిల్ టేక్‌లో చేశామని శివబాలాజీ అన్నాడు. ఈ ఆల్బమ్‌ను మంచు విష్ణు హెూంబ్యానర్ అవా ఎంటర్‌టైన్‌మెంట్‌పై రూపొందించారు. గోదారికే సోగ్గాన్నే పాటపై మీరూ ఓ లుక్కేయండి.






## థియేటర్స్‌లో ఈ సినిమాలు అట్టర్ ఫ్లాప్.. ఓటీటీలో మాత్రం రచ్చో రచ్చః

ఈ మధ్య కాలంలో ఎత పెద్ద హిట్ అయిన సినిమా అయిన రిలీజ్ అయిన కొద్ది రోజుల వ్యవధిలోనే థియేటర్స్‌లోకి వచ్చేస్తుంది. సినిమా హిట్ అయితే రెండు నెలల్లో ఓటీటీలో సందడి చేస్తుంది. అదే యావరేజ్ అయితే నెల కాకముందే ఓటీటీలో స్ట్రీమ్ అవుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొన్ని సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా హిట్ కాకపోయిన ఓటీటీలో మాత్రం సందడి చేశాయి. థియేటర్లలో బొక్క బోర్లా పడ్డ పడి డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆ రెండు సినిమాలు ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. ఈ ఏడాది ఒకే రోజు థియేటర్లలో విడుదలైన సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా అలరించలేకపోయాయి. కాని ఓటీటీ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. అవి మరేవో కాదు ఎమర్జెన్సీ.. ఆజాద్. బాలీవుడ్ కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన హిస్టారికల్ పొలిటికల్ డ్రామా ఎమర్జెన్సీ చిత్రం ఈ ఏడాది జనవరి 17న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో కంగనా ఇందిరా గాంధీ పాత్రలో కనిపించి అలరించింది. అయితే దాదాపు రూ.60 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.22 కోట్ల కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. కాకపోతే నెట్‌ఫ్లిక్స్ లో ఓటీటీలో స్ట్రీమ్ అవుతున్న ఈ చిత్రం టాప్ 3 ట్రెండింగ్ ప్లేస్ లో ఉంది. అంతేకాదు ఈ చిత్రానికి ఐఎమ్డీబీ 5.2 రేటింగ్ ఇచ్చింది.



## నో అప్డేట్స్.. అభిమానులకు నిరాశ తప్పదేమో!

ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్ పాన్ ఇండియా హీరోలుగా ఫుల్ క్రేజ్ సంపాదించారు. చరణ్ ప్రస్తుతం ఓ మూవీ చేస్తున్నాడు. మరో మూవీ లైనులో ఉంది. బన్నీ కూడా రెండు సినిమాల కోసం సిద్ధమవుతున్నాడు. సరిగ్గా ఇలాంటి టైంలో ఓ బ్యాడ్ న్యూస్ అభిమానుల మధ్య చర్చకు కారణమవుతోంది. హీరోలన్నాక సినిమాలు చేస్తుంటారు. మంచి రోజులు చూసుకుని అప్డేట్స్ ఇస్తుంటారు. ఇక పుట్టినరోజున గ్లింప్స్, పోస్టర్స్ లాంటివి రిలీజ్ చేస్తుంటారు. త్వరలో చరణ్ (మార్చి 27), బన్నీ (ఏప్రిల్ 8) బర్త్ డేలు రాబోతున్నాయి. దీంతో కొత్త మూవీ అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ ఈసారి అలాంటివేం ఉండవని తెలుస్తోంది. చరణ్-బుచ్చిబాబు సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. కొన్నిరోజుల క్రితం ఈయన గుండెల్లో నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేరారు. డిశ్చార్జ్ కూడా అయిపోయి ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే గ్లింప్స్ విజువల్స్ రెడీ అయిపోయినా సరే మ్యూజిక్ బాకీ ఉండటంతో చరణ్ పుట్టినరోజు దీన్ని రిలీజ్ చేయడం కష్టమేనని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ కొత్త మూవీస్ కి సంబంధించి పుట్టినరోజున అనౌన్స్ మెంట్స్ ఉండొచ్చని అనుకున్నారు. కానీ బన్నీ నానమ్మ ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త సినిమాల ప్రకటన సరికాదని, వాయిదా వేసుకున్నట్లు సమాచారం. ఈ రూమర్స్ బట్టి చూస్తే త్వరలో మంచి రోజు చూసుకుని చరణ్, బన్నీ మూవీస్ అప్డేట్స్ రిలీజ్ చేస్తారనిపిస్తుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,